


గోదావరి వద్ద దేవాదుల ప్రాజెక్టు ఇన్‌టేక్ వెల్ (ఫైల్)

ఎత్తిపోతలు ఎలా?!

దేవాదుల ప్రాజెక్టును వేధిస్తున్న నిధుల కొరత

- ఈ ఏడాది ఖరీఫ్‌కు ఓరుగల్లు రైతాంగానికి దేవాదుల నీళ్లు కష్టమే..
- ఏటా 60 టీఎంసీల నీటిని 6.21లక్షల ఎకరాలకు అందేలా ప్రణాళిక
- ఇప్పటివరకు అత్యధికంగా 16.41 టీఎంసీల నీరే లిఫ్ట్
- 20 ఏళ్లలో రూ.13,911.88కోట్లు ఖర్చు చేసినా అందని గోదావరి జలాలు
- పాలెం వాగు ప్రాజెక్టు, ఎస్సారెస్పీ-2, మోడికుంట ప్రాజెక్టుల పరిస్థితి ఇంతే..
- వానలు అంతంతే.. ప్రాజెక్టుల నీళ్లపైనే రైతుల ఆశలు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

దేవాదుల ప్రాజెక్టును నిధులు కొరత వేధిస్తోంది. 20ఏళ్లగా దేవాదుల ప్రాజెక్టు పనులు పూర్తి కావటం లేదు. ఏటా 60టీఎంసీల నీటిని ఎత్తిపోసి 6.21లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన దేవాదుల ప్రాజెక్టు పనులు అసంపూర్తిగానే మిగిలి పోతున్నాయి. ఇప్పటివరకు ఏ ఏడాది కూడా కనీసం 16.41టీఎంసీలకు పైగా నీటిని ఎత్తిపోయలేదు. పైగా ప్రాజెక్టు కోసం ఇప్పటికే రూ.13,911.88కోట్లు ఖర్చు చేయగా, ఇంకా రూ.3,588కోట్లు అవసరంగా ఇంజనీర్లు గుర్తించారు. అయితే మూడో దశ నుంచి నీటిని లిఫ్టు చేసేందుకు రూ.650కోట్ల చాలని ప్రభుత్వం సూచన ప్రాయంగా అంచనా వేసింది. కానీ బడ్జెట్‌లో దేవాదులకు నిధులు కేటాయించకపోవటంతో ఈ ఏడాది ఖరీఫ్‌కు కూడా గోదావరి జలాల ఎత్తిపోతలు లేనట్టేనా..? అనే ఆందోళన రైతుల్లో వ్యక్తం అవుతోంది.

60టీఎంసీలు.. 6.25లక్షల ఎకరాలకు నీళ్లు

ఉమ్మడి వరంగల్‌కు వరప్రయదాయనిగా చెప్పుకునే దేవాదుల ప్రాజెక్టు (జె.చొక్కారావు ఎత్తిపోతల పథకం)కు టీడీపీ హయాంలో అప్పటి ఏటూరునాగారం మండలం దేవాదుల, గంగారం గ్రామల వద్ద 2003 జూన్ 16న అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాన చేశారు. ఈపీసీ పద్ధతిలో టెండర్ల ప్రక్రియ పూర్తి చేశారు. అయితే 2005లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత మొదటి, రెండో దశల పనులకు శ్రీకారం చుట్టారు. దేవాదుల ప్రాజెక్టు నుంచి ఏటా 38.182 టీఎంసీల నీటిని ఎత్తిపోసేందుకు ప్రణాళిక రూపొందించింది. ఇందులో వరంగల్ మహా నగరంతోపాటు ఇతర ప్రాంతాలకు 2.842టీఎంసీల నీటిని తాగునీటి అవసరాలకు కేటాయించారు. మిగిలిన 35.34టీఎంసీలనే 4.75లక్షల ఎకరాల సాగుకు వినియోగించాలని నిర్ణయించారు. అయితే తెలంగాణ ఏర్పడిన తరువాత దేవాదులు ప్రాజెక్టును ప్రభుత్వం పునఃసమీక్షించింది. తుపాకులగూడెం వద్ద రూ.2,121కోట్ల వ్యయంతో సమ్మక్క బ్యారేజీని నిర్మించారు. ఈ బ్యారేజీలో నిల్వ ఉన్న నీటితో 60టీఎంసీలను ఎత్తిపోసేలా డిజైన్ చేశారు. ఏడాదిపాటు గోదావరి జలాలు అందుబాటులో ఉన్న సమయంలో దేవాదుల నుంచి ఎత్తి 6.21లక్షల ఎకరాలకు సాగునీరు, ఎస్సారెస్పీ ద్వారా మరో 7.50లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించే విధంగా గత ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే మూడు దశల్లో చేపట్టిన పైపులైన్లు, గ్రావిటీ కెనాళ్లు, రిజర్వాయర్లు, లిఫ్టుల పనులు దాదాపు పూర్తి అయినప్పటికీ పూర్తిస్థాయిలో నీటిని ఎత్తిపోయలేని స్థితి నెలకొంది. మొదటి దశ, రెండో దశ పనులు పూర్తి కాగా, మూడోదశ పనుల్లోనే జాప్యం జరిగింది.

అతిపెద్ద సొరంగాన్ని ములుగు జిల్లా జాకారం నుంచి హనుమకొండ జిల్లా దేవన్నపేట వరకు 49.6కిలో మీటర్లు నిర్మించారు. సొరంగం నుంచి గోదావరి జలాలను తరలించే పనులు పూర్తి చేశారు. దేవన్నపేట రిజర్వాయర్ వద్ద నిర్మించిన అతిపెద్ద సర్జ్‌పూల్‌ను 25మీటర్ల డయాతో 135మీటర్ల లోతున్న వెల్ టైప్‌లో నిర్మించగా, 141 మీటర్ల లోతులో పంపుహౌస్ ఏర్పాటు చేశారు.




దేవాదుల లిఫ్ట్ ద్వారా ధర్మసాగర్ చెరువులోకి పంపింగ్ అవుతున్న గోదావరి జలాలు

నీళ్లున్నా.. ఎత్తి పోసుడేట్లా..?

20 ఏళ్ల కాలంలో దేవాదుల ప్రాజెక్టు నుంచి ఆశించిన స్థాయిలో నీటి ఎత్తిపోతలు లేవు. తొలుత 2009-10లో దేవాదుల నుంచి 0.976 టీఎంసీల నీటినే లిఫ్టు చేయగా, 2010-11లో 1.053 టీఎంసీలు ఎత్తిపోశారు. 2013-14 వరకు కూడా మూడు టీఎంసీల నీటిని ఎప్పుడు ఎత్తిపోసిన సందర్భాలు లేవు. తెలంగాణ ఏర్పడిన తరువాత ప్రభుత్వం పెద్దగా నిధులు కేటాయింపులు చేయకపోవటంతో దేవాదుల ఎత్తిపోతలు నత్తనడకనే సాగాయి. 2014-15లో ఖరీఫ్, యాసంగిలో కలిపి 4.981 టీఎంసీలను లిఫ్టు చేయగా, 2015-16లో 5.6టీఎంసీలు, 2016-17లో 5.53టీఎంసీలే ఎత్తిపోశారు. ఈ పదేళ్ల కాలంలో అత్యధికంగా 2018-19లో మాత్రమే 16.4టీఎంసీలను లిఫ్టు చేయగా, 2023-24లో 14.466టీఎంసీలు, 2019-20లో 13.36టీఎంసీల నీటిని ఎత్తిపోశారు. తెలంగాణ ఏర్పడిన తరువాత కూడా ఏ ఏడాది కూడా 20టీఎంసీల నీటిని ఎత్తిపోయలేదు. ప్రస్తుతం మూడో దశ పనులు పూర్తి అయ్యాయి. ఈ దశ నుంచి 50టీఎంసీల నీటిని ఎత్తి పోసుకునేందుకు అవకాశం ఉంది. గోదావరిలో కూడా నీళ్లు పుష్కలంగా ఉన్నాయి. దేవాదుల నుంచి మూడో దశలో దేవన్నపేట రిజర్వాయర్‌కు నీళ్లు చేరిన తరువాత వాటిని జనగామ జిల్లాలోని స్టేషన్‌ఘనపూర్, జనగామ, పాలకుర్తితోపాటు వర్ధన్నపేట, పరకాల, హుజూరాబాద్ నియోజకవర్గాల్లో సుమారు 2లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. అయితే నిధుల కొరతతో డిస్ట్రిబ్యూటరీ పనులు, దేవాదుల నీటి కోసం తవ్విన కాలువల లైనింగ్ దెబ్బతిన్న పనులు పూర్తి కావటం లేదు. వీటితోపాటు పాలకుర్తి, నష్కల్, చెన్నూరు తదితర రిజర్వాయర్లు ఇంకా పూర్తిస్థాయిలో పనులు కాలేదు. అలాగే నర్మెటట మండలం గండిరామారం (మల్లన్న గండి) జలాశయం నుంచి తరిగొప్పుల మండలం బొత్తలపర్రె గ్రామం వరకు ఒక లిఫ్టు, గుండ్లసాగర్ నుంచి వేలేరు చెరువుకు రెండో లిఫ్టు, నష్కల్

2014 నుంచి దేవాదుల నుంచి ఎత్తిపోతలు (టీఎంసీలు) ఇలా..

సంవత్సరం	ఖరీఫ్	యాసంగి	మొత్తం
2014-15	00	4.981	4.981
2015-16	2.4	5.6	8.00
2016-17	2.38	5.53	7.91
2017-18	2.457	4.563	7.02
2018-19	5.578	10.831	16.41
2019-20	4.008	9.352	13.36
2020-21	4.457	5.447	9.904
2021-22	00	9.138	9.138
2022-23	00	9.406	9.406
2023-24	4.778	9.688	14.466
2024-25	00	00	000



గోదావరి వద్ద దేవాదుల ప్రాజెక్టు ఇన్‌టేక్ వెల్

మిగతా 7వ పేజీలో..



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యశారద

ముఖ్యమంత్రి సభకు ఉపాధ్యాయులను తరలించాలి

- కలెక్టర్ సత్యశారద

వరంగల్ కలెక్టరేట్, జూలై 31: రాష్ట్ర వ్యాప్తంగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులతో ఆగస్టు 2వ తేదీన హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి సభకు ఉపాధ్యాయులను జిల్లా నుంచి తరలించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు సమన్వయంతో జిల్లాలోని 13 మండలాల్లో మైనారిటీ, గిరిజన, ఆశ్రమ పాఠశాలల్లో పదోన్నతి పొందిన సుమారు 634 మంది ఉపాధ్యాయులు హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో జరిగే సభకు హాజరై తిరిగి సురక్షితంగా చేరుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలానికి ఒక బస్సు చొప్పున టీజీ ఆర్టీసీ బస్సులలో డ్రైవర్, అటెండెంట్, ఏఎన్ఎం, పోలీసు ఉండేలా చూసుకోవాలన్నారు. నర్సంపేట మండల కేంద్రం నుంచి రెండు బస్సులు ఉదయం 6 గంటలకు, కలెక్టరేట్ నుంచి 12 బస్సులు ఉదయం 7 గంటలకు బయలుదేరేలా చూడాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి, ఆర్టీసీ వరంగల్ డిపో-1 మేనేజర్ మోహన్‌రావు, జిల్లా రవాణా అధికారి లక్ష్మి, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంఈవో, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



వెహికిల్ షెడ్డులో అధికారులతో మాట్లాడుతున్న మేయర్ సుధారాణి

వాహనాల మరమ్మతు త్వరగా చేయాలి

- మేయర్ గుండు సుధారాణి

వరంగల్ కార్పొరేషన్, జూలై 31: బల్దియా వాహనాల మరమ్మతులు ఆలస్యం జరుగుతున్నట్టు ఫిర్యాదులు అందుతున్నాయని, రిపేరుకు వచ్చిన వాహనాలను త్వరితగతిన మరమ్మతు చేసి పంపించాలని మేయర్ గుండు సుధారాణి సిబ్బందికి సూచించారు. బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని వెహికిల్ రిపేరు షెడ్డును అధికారులతో కలిసి సందర్శించారు. అక్కడ జరుగుతున్న పనులపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చిన్నపాటి రిపేరు కూడా నెలల తరబడి ఎందుకు నిలిచిపోతోందని సిబ్బందిని ప్రశ్నించి మండిపడ్డారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. బల్దియా పరిధిలో పని చేసే వాహనాల మరమ్మతుల్లో జాప్యం చేయకుండా సకాలంలో అందిస్తే పనులు సైతం వేగంగా జరుగుతాయన్నారు. మేయర్ వెంట ఇన్‌చార్జి ఎస్ఈ రాజయ్య, ఈఈ సంజయ్, డీఈ సంతోష్‌బాబు, సీఎంహెచ్‌వో డాక్టర్ మల్లం రాజేశ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శాంరాజు, అనిల్‌కుమార్‌లతో పాటు పీఆర్‌వో అయూబ్‌ఖాన్ ఉన్నారు.



ఇంతేజార్‌గంజ్ పీఎస్ తనిఖీ చేస్తున్న సీపీ అంబర్‌కిశోర్ ఝా

నిజాయితీతో ప్రజలకు సేవలందించాలి

- పోలీసు కమిషనర్ అంబర్‌కిశోర్ ఝా
- ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్ తనిఖీ

వరంగల్ చౌరస్తా, జూలై 31: పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు నిజాయితీతో సేవలందించాలని పోలీసు కమిషనర్ అంబర్‌కిశోర్ ఝా స్టేషన్ అధికారులు, సిబ్బందికి సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం వరంగల్‌లోని ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. సీపీకి స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్ పూలమొక్క అందజేసి స్వాగతం పలికారు. తొలుత స్టేషన్‌లో విధులు నిర్వహించే సిబ్బంది కిట్ ఆర్టికల్స్‌ను పరిశీలించారు. స్టేషన్ పరిసరాలు, సీసీ కెమెరాలు, సన్నిహిత సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు పెండింగ్‌లో తీవ్రమైన నేరాల సీడీ ఫైల్స్, స్థిరాస్తి చోరీలు, ఐటీ కేసుల ప్రస్తుత స్థితిగతులపై రికార్డులను సీపీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీపీ అంబర్‌కిశోర్ ఝా మాట్లాడుతూ కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు.

ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్లను ప్రతీ రోజు గమనించాలని, అలాగే ఆస్తి నేరాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టాలని సూచించారు. అరెస్టు చేసిన ఇతర రాష్ట్రాలకు చెందిన నేరస్తుల సమాచారాన్ని సంబంధిత రాష్ట్రాలకు అందజేయాలని అన్నారు. స్టేషన్ పరిధిలో తిరిగే అనుమానితుల సమాచారాన్ని సేకరించాలని, కష్టంలో స్టేషన్‌కు వచ్చే బాధితులకు పోలీసులు స్వాంతన చేకూర్చాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ వారిచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్, ఇన్‌స్పెక్టర్ ఎం.శివకుమార్, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నగరంలో చైన్‌స్నాచర్ల పంజా

- మహిళలే లక్ష్యంగా చైన్ స్నాచింగ్‌లు
- వరంగల్ చౌరస్తాలోని మేదరివాడ, కొత్తవాడలో దొంగతనం

మట్టెవాడ, జూలై 31: వరంగల్ నగరంలో చైన్‌స్నాచర్లు పంజా విసిరారు. ఒకే రోజు రెండు చోట్ల రాత్రి సమయంలో చైన్ స్నాచింగ్‌కు పాల్పడ్డారు. మంగళవారం రాత్రి కొత్తవాడ, వరంగల్ చౌరస్తాలోని మేదరివాడలో మహిళల మెడలో నుంచి బంగారు గొలుసులను అపహరించారు. ఈ రెండు చైన్ స్నాచింగ్ ఘటనలు 2 గంటల వ్యవధిలో జరిగాయి. పోలీసులు తెలిపిన ప్రకారం... వరంగల్ మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తవాడ ప్రాంతంలో మంగళవారం రాత్రి వనజ అనే మహిళ బంధువుల ఇంటికి వెళ్తుంది. ఈ క్రమంలో అక్టివా హోండా ద్విచక్ర వాహనంపై ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఆమెను అనుసరించారు. తర్వాత వెనుక కూర్చున్న వ్యక్తి వనజ మెడలోని బంగారు పుస్తెల తాడును లాక్కొని పరారయ్యారు. లాగే క్రమంలో పుస్తెలు కిందపడ్డాయి.

వరంగల్ ఇంతేజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వరంగల్ చౌరస్తా మేదరివాడలో మంగళవారం రాత్రి అయ్యప్ప చౌదపూడి దుకాణంలో రాజ్యలక్ష్మి(62) అనే వృద్ధురాలి మెడలో నుంచి బంగారం చైన్‌ను గుర్తు తెలియని వ్యక్తి అపహరించాడు. మొదటగా ఆ వ్యక్తి అగర్‌బత్తి కావాలని అడిగి కొద్దిసేపు మేదరివాడ ప్రాంతంలో తిరిగి మళ్లీ అదే షాపుకు వచ్చాడు. అగర్‌బత్తి, ఊదు కావాలని అడుడగా వెనక్కి తిరిగి ఇస్తున్న క్రమంలో రాజ్యలక్ష్మి మెడలో నుంచి బంగారు గొలుసును లాక్కొని అండర్ బ్రిడ్జి వైపు పరిగెత్తారు. షాపులో ఉన్న రాజ్యలక్ష్మి కుమారులు వెంబడించగా అప్పటికే మరో వ్యక్తి ద్విచక్ర వాహనంతో సిద్ధంగా ఉండగా పరారయ్యారు. ఈ ఘటతో షాక్‌కు గురయ్యారు. మట్టెవాడ, ఇంతేజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి 2 గంటల వ్యవధిలోనే మహిళలే లక్ష్యంగా గుర్తు తెలియని వ్యక్తులు చైన్ స్నాచింగ్‌లకు పాల్పడ్డారు. ఒకరు వాహనాన్ని నడుపుతుండగా, మరొకరు చైన్ స్నాచింగ్‌కు పాల్పడ్డారు. ఇంతేజార్ గంజ్ పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలోని మేదరివాడలో సంఘటన జరగడం చర్చనీయాంశంగా మారింది.



కొత్తవాడలో చైన్ స్నాచింగ్‌కు పాల్పడి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న అనుమానితులు



చైన్ స్నాచింగ్ అనుమానితుడు

రంగంలోకి సీసీఎస్, మట్టెవాడ, ఇంతేజార్‌గంజ్ పోలీసులు

వరంగల్ నగరంలో రెండు చోట్ల గుర్తు తెలియని వ్యక్తులు చైన్ స్నాచింగ్‌కు పాల్పడడంతో పోలీసు ఉన్నతాధికారులు సంఘటన స్థలాలను పరిశీలించారు. బుధవారం సెంట్రల్ జోన్ డీసీపీ సలీమ, వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్, సీసీఎస్ సీఐ అబ్బయ్య, చైన్ స్నాచింగ్ జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. సీసీఎస్ పోలీసులు, మట్టెవాడ, ఇంతేజార్‌గంజ్ క్రైం పార్టీ పోలీసులు నగరంలోని సీసీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించారు. చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన అనుమానితులను ఫొటోల సహాయంతో గుర్తించారు.

మరియపురంను సందర్శించిన కేంద్ర బృందం

- గ్రామాభివృద్ధిని వివరించిన అల్లం బాలిరెడ్డి

గీసుగొండ, జూలై 31: జాతీయ ఆదర్శ గ్రామం మరియపురంను కేంద్ర సచివాలయ గ్రూప్-2 బృందం బుధవారం సందర్శించింది. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సాధించిన కేంద్ర, రాష్ట్ర స్థాయి అవార్డుల గురించి అడిగి తెలుసుకున్నారు. జాతీయ స్థాయి ఉత్తమ గ్రామంగా ఎదిగిన తీరును కార్యదర్శులు స్వప్న, సరిత, శ్రీధర్ వివరించారు. అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన మాజీ సర్పంచ్ అల్లం బాలిరెడ్డి గురించి వివరించడంతో కేంద్ర బృందం స్వయంగా బాలిరెడ్డి ఇంటికి వెళ్లి కలిశారు. ప్రజల సహకారంతోనే గ్రామాభివృద్ధిని సాధించవచ్చని బృందానికి ఆయన వివరించారు. గ్రామం మొత్తం సౌరకాంతు (సోలార్‌సిస్టం)లతో వెలగాలనేది తన లక్ష్యం అన్నారు. ఇప్పటికే గ్రామంలో 25శాతం ప్రజలు సోలార్ సిస్టంలను ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. గ్రామంలోని స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసేందుకు ఉమ్మడి కుటీర పరిశ్రమను నెలకొల్పడం, యువతను పోటీ పరీక్షలకు సిద్ధం చేసేవిధంగా అన్ని హంగులతో లైబ్రరీ ఏర్పాటు, మహిళలకు కమ్యూనిటీ హాల్ నిర్మించాలనుకుంటున్నట్లు బాలిరెడ్డి వివరించారు. దీంతో మరియపురం శెహబాష్ అంటూ బృందం సభ్యులు కితాబిచ్చారు. అనంతరం జాతీయ ఆదర్శ గ్రామం గంగదేవిపల్లిని సందర్శించి ఉపాధి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో బృందం సభ్యులు ఏడీ అశ్రాఫ్, అంకిత్‌సింగ్, రౌనక్‌త్యాగి, ప్రత్యూష్ తివారి, అమన్‌జాంగ్ర నిర్డ్ ప్రతినిధి శేఖర్, డీఆర్‌డీవో కౌసల్యాదేవి, డీటీఎం కూసం రాజమౌళి, ఏపీవో చంద్రకాంత్, ఎంపీడీవో కమలాకర్, ఎంపీవో ప్రభాకర్, సీనియర్ అసిస్టెంట్ షాజహాన్, ఈసీ శ్రీలత, సీసీ సుజాత తదితరులు పాల్గొన్నారు.



బాలిరెడ్డితో మాట్లాడుతున్న కేంద్ర బృందం సభ్యులు



శ్మశానవాటిక పనులను పరిశీలిస్తున్న కమిషనర్

సమీకృత మార్కెట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచండి

- బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే
- శ్మశానవాటిక అభివృద్ధి పనుల పరిశీలన

వరంగల్ కార్పొరేషన్, జూలై 31: సమీకృత మార్కెట్ (ఐవీఎన్ఎం) నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని వరంగల్ నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. బుధవారం వరంగల్ లక్ష్మీపురం మార్కెట్ ఆవరణలో నిర్మితమవుతు న్న సమీకృత ఇంటిగ్రేటెడ్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. పనులను సమర్థవంతంగా నిర్వహించేం దుకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిష నర్ మాట్లాడుతూ.. మార్కెట్ నిర్మాణ పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. అనంతరం వరంగల్ బస్‌స్టాండ్ పనులతో పాటు తిలక్‌నగర్ పోతనరోడ్డు ప్రాంతంలో నిర్మితమవుతున్న శ్మశానవాటిక పనులను కమిషనర్ పరిశీలించారు. ఈఈ శ్రీనివాస్, డీఈ రంగారావు, ఏఈలు శ్రీకాంత్, సతీష్, హబీబ్‌లు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలను జయప్రదం చేయాలి

- జిల్లా సంక్షేమ అధికారి హైమావతి

ఆటోనగర్(వరంగల్), జూలై 31: మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించే తల్లిపాల వారోత్సవాలను జయప్రదం చేయాలని జిల్లా సంక్షేమ అధికారి జె.హైమావతి కోరారు. ఈ మేరకు బుధవారం ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ వారోత్సవాలను అంగన్‌వాడీ, ఆశ, ఏఎన్ఎం, సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్స్ ప్రతి ప్రభుత్వ ఆస్పత్రిలో చేపడుతున్నట్లు తెలిపారు. అమృతం కన్నా విలువైనది అమ్మపాలు, చంటిబిడ్డకు ఆరోగ్యంతో పాటు పోషణను అందించి ఆరోగ్య సమాజాన్ని నిర్మించే ఉద్దేశ్యంతో ఈ సంవత్సరం అంతరాలను తొలగించి తల్లిపాల ప్రాముఖ్యతను చాటుదాం అనే నినాదాంతో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ముర్రుపాల ప్రాముఖ్యత, బిడ్డ పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే అందించాలని సూచించారు. ఆరు నెలల నుంచి రెండు సంవత్సరాల వరకు బిడ్డకు అందించే అదనపు ఆహారంపై అవగాహన కల్పించేందుకోసం కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆమె పేర్కొన్నారు.



గ్యాస్ సిలిండర్ రాయితీకి ఎదురుచూపులు

వరంగల్ కలెక్టరేట్, జూలై 31: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల్లో ఒకటైన మహాలక్ష్మి పథకంలో అర్హులైన లబ్ధిదారులకు రూ.500లకే గ్యాస్ సరఫరా చేస్తామని ప్రకటించింది. తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి రాయితీపై వంట గ్యాస్ సిలిండర్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంది. అర్హులైన లబ్ధిదారులకు రాయితీ జమ కావడం లేదు. ప్రభుత్వం ఇచ్చే రాయితీ సిలిండర్‌తో కుటుంబంలో ఎంతో కొంత మేరకు ఆర్థిక భారం తప్పుతుందనుకున్న పేదలకు నిరాశే మిగులుతోంది. గ్యాస్ సిలిండర్ తీసుకొని రెండు మూడు నెలలు గడుస్తున్నా రాయితీ రాకపోవడంతో పేదలు ఇబ్బందులు పడుతున్నారు. వరంగల్ జిల్లాలో 15 గ్యాస్ ఏజెన్సీలు ఉన్నాయి. మొత్తం 4 లక్షల 289 గ్యాస్ కనెక్షన్లు ఉండగా, ఇందులో సింగిల్ సిలిండర్లు 2,65,132, డబుల్ సిలిండర్లు 1,35,157, సీఎస్ఆర్ 18,280, దీపం పథకం కింద 62,862, ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు 46,195 ఉన్నాయి.

ఏజెన్సీల చుట్టూ ప్రదక్షిణలు

చాలా మంది లబ్ధిదారులకు గ్యాస్ రాయితీ డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమ కావడం లేదు. దీంతో గ్యాస్ ఏజెన్సీలు, బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. గ్యాస్ సిలిండర్‌కు పూర్తి ధర చెల్లిస్తున్నారు. కానీ, ఏజెన్సీ నిర్వాహకులు, అధికారులు నిర్లక్ష్యం మూలంగా గ్యాస్ రాయితీ డబ్బులు చాలా మంది ఖాతాల్లో పడటం లేదు. సిలిండర్ తీసుకొని నెలలు గడుస్తున్నా రాయితీ డబ్బులు జమ కాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు.

రాయితీ డబ్బులు పడడం లేదు

- ఎం.కుమార్, కాశిబుగ్గ, వరంగల్.



ప్రజాపాలనలో మహాలక్ష్మి పథకం కింద రాయితీ గ్యాస్ సిలిండర్ కోసం దరఖాస్తు చేసుకున్నాం. గ్యాస్ బుక్ చేసుకొని వినియోగించుకుంటున్నా ఇప్పటి వరకు సబ్సిడీ డబ్బులు బ్యాంకు ఖాతాలో జమ కావడం లేదు. గ్యాస్ ఏజెన్సీలను సంప్రదిస్తే ఒకసారి బ్యాంకులో సరిచూసుకోవాలని చెబుతున్నారు. అక్కడికి వెళితే గ్యాస్ ఏజెన్సీని సంప్రదించాలని అంటున్నారు. ఎవరిని అడగాలో అర్థం కావడం లేదు. రాయితీ సిలిండర్‌తో ఆర్థిక భారం తగ్గుతుందని భావిస్తే నిరాశ తప్పడం లేదు.

ఉద్యోగ విరమణ పొందిన పోలీసులకు సత్కారం



ఉద్యోగ విరమణ పొందిన పోలీసులతో సీపీ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ క్రైం, జూలై 31: పోలీసుశాఖలో వివిధ హోదాల్లో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన వారిని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సత్కరించారు. బుధవారం హనుమకొండలోని కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉద్యోగ విరమణ పొందిన అదనపు డీసీపీ రాగ్యానాయక్, ఇన్‌స్పెక్టర్ దామోదర్, ఎస్సైలు గాలిబ్ షరీఫ్, కుమారస్వామి, ఏఎస్ఐలు సుధాకర్, మక్బూల్, మోహినొద్దిన్, ప్రేమ్‌సాగర్, ముసలయ్య, జైపాల్‌రావు, వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ అంజయ్యలను కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో అదనపు డీసీపీలు సంజీవ్, సురేష్‌కుమార్, ఏసీపీ అనంతయ్య, ఆర్ఐలు శ్రీనివాస్, స్పర్జన్‌రాజ్, సతీష్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు శోభన్‌కుమార్ పాల్గొన్నారు.

వరంగల్ అదనపు డీఎంహెచ్ఓగా డాక్టర్ సాంబశివరావు

▸ హనుమకొండకు అప్పయ్య వచ్చే అవకాశాలు

వరంగల్ మెడికల్, జూలై 31: వరంగల్ జిల్లా అదనపు వైద్య, ఆరోగ్యశాఖ అధికారిగా ప్రస్తుతం వర్క్ఆర్డర్పై హనుమకొండ డీఎంహెచ్ఓగా కొనసాగుతున్న డాక్టర్ బి.సాంబశివరావు బదిలీ అయ్యారు. ఇప్పటి వరకు ఈ స్థానంలో కొనసాగిన డాక్టర్ జాటోత్ సుధార్సింగ్ హైదరాబాద్ గాంధీ ఆస్పత్రి సివిల్ సర్జన్ ఆర్ఎంవోగా బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో ఆర్టీ నెంబర్ 415 విడుదల చేసింది. అదే విధంగా ఎంజీఎం ఆస్పత్రి సివిల్ సర్జన్ ఆర్ఎంవో డాక్టర్ బి.హరీశ్రాజ్ మంచిర్యాల జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి బదిలీ అయ్యారు.

అప్పయ్య..

హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ అప్పయ్య గతంలో పదోన్నతి పొందారు. అయినప్పటికీ వర్క్ ఆర్డర్పై ములుగు జిల్లా డీఎంహెచ్గానే కొనసాగుతున్నారు. ఈ క్రమంలో మహబూబ్నగర్ జిల్లా డీఎంహెచ్వోగా కొనసాగుతున్న డాక్టర్ బి.సాంబశివరావు వర్క్ ఆర్డర్పై ఇంతకాలం హనుమకొండ డీఎంహెచ్వోగా కొనసాగారు. అయితే డాక్టర్ సాంబశివరావు వరంగల్ వైద్య, ఆరోగ్య శాఖకు మారడంతో డాక్టర్ అప్పయ్య హనుమకొండకు వచ్చే అవకాశాలున్నాయని ఉద్యోగులు చెబుతున్నారు. అయితే డాక్టర్ అప్పయ్య హనుమకొండకు వచ్చేందుకు సుముఖంగా లేరని తెలుస్తోంది. అదే విధంగా వరంగల్ డీఎంహెచ్ఓగా కొనసాగుతున్న డాక్టర్ కె.వెంకటరమణ కరీంనగర్లో విధులు నిర్వర్తించాల్సి ఉన్నప్పటికీ వర్క్ ఆర్డర్పై వరంగల్లో కొనసాగుతున్నారు. ప్రస్తుతం సాధారణ బదిలీలతో అసలు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు ఎవరనే అయోమయం వైద్య వర్గాల్లో కొనసాగుతోంది. ఎంజీఎం ఆస్పత్రి సివిల్ సర్జన్ ఆర్ఎంవో పోస్టు ప్రస్తుతం ఖాళీగా ఉంది.

భారీగా రిజిస్ట్రార్ల బదిలీలు

▸ ఉమ్మడి జిల్లాలోని 12 మంది సబ్ రిజిస్ట్రార్ల స్థాన చలనం
▸ జిల్లాకు 15 మంది రిజిస్ట్రార్ల రాక
▸ జిల్లా రిజిస్ట్రార్ రవి హైదరాబాద్కు బదిలీ



రాంనగర్, జూలై 31: వరంగల్ జిల్లా రిజిస్ట్రార్ హరికోట్ల రవి హైదరాబాద్కు బదిలీ అయ్యారు. శాఖ డీఐజీ సుభాషిణికి జిల్లా రిజిస్ట్రార్గా అదనపు బాధ్యతలు అప్పగించారు. బుధవారం రిజిస్ట్రేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జిల్లాల రిజిస్ట్రార్లతో పాటు సబ్ రిజిస్ట్రార్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా రిజిస్ట్రార్తో పాటు 12మంది సబ్ రిజిస్ట్రార్లు పొరుగు జిల్లాలకు బదిలీ అయ్యారు. వరంగల్ జిల్లాకు ఒక జిల్లా రిజిస్ట్రార్ స్థాయి అధికారితో పాటు 14 మంది సబ్ రిజిస్ట్రార్లు బదిలీపై వస్తున్నారు. ఆదిలాబాద్ నుంచి జిల్లా రిజిస్ట్రార్ స్థాయి అధికారి ఫణిందర్ బదిలీపై వరంగల్కు వస్తున్నప్పటికీ ఆయనను ఆడిట్కు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా రిజిస్ట్రార్ రవి హైదరాబాద్కు బదిలీ కాగా, ఆయన స్థానంలో ఎవరినీ కేటాయించలేదు. డీఐజీ సుభాషిణికి అదనపు బాధ్యతలు అప్పగించారు.

వరంగల్ నుంచి బదిలీ అయిన సబ్ రిజిస్ట్రార్లు

పేరు	ప్రస్తుతం	బదిలీ ప్రదేశం
డి.సుజాత	వరంగల్ (డీఐజీ కార్యాలయం)	జగిత్యాల
టి.సంపత్కుమార్	జనగామ	ఖమ్మం
ఆర్.రాజు	వరంగల్ జిల్లా కార్యాలయం	మధిర
కె.మోసెస్ భాస్కర్	ఆడిట్ వరంగల్	సత్తుపల్లి
వి.వేణుమాధవ్	ఏఆర్సీ వరంగల్	కొత్తగూడెం
ఎ.కార్తీక్	ఖిలా వరంగల్	ఖమ్మం
టి.భాగ్యలక్ష్మీ	భీమదేవరపల్లి	ఖమ్మం (ఆడిట్)
ఎస్.రాంకిషోర్	నర్సంపేట	ఖమ్మం
మసియోద్దిన్	వరంగల్ రూరల్	కొల్లూరు
జి.అరుణ	వర్ధన్నపేట	ఖమ్మం రూరల్
ఎ.క్రిష్ణయ్య	చేర్యాల	కామారెడ్డి
అమ్జద్	వరంగల్	స్టేషన్ఘన్పూర్

వరంగల్కు వస్తున్న సబ్ రిజిస్ట్రార్లు

పేరు	ప్రస్తుతం	బదిలీ ప్రదేశం
ఎ.రవీంద్రబాబు	ఖమ్మం	మహబూబాబాద్
జె.రాంనర్సింహరావు	కుసుమంచి (ఖమ్మం)	వరంగల్ జిల్లా కార్యాలయం
జె.కిషన్నాయక్	జగిత్యాల	భీమదేవరపల్లి
ఎ.తిరమల్రావు	ఐజీ కార్యాలయం	ఆడిట్ వరంగల్
ఆర్.రాము	మంచిర్యాల	భూపాలపల్లి
ఎం.దిలీప్చంద్ర గోపాల్	ఐజీ కార్యాలయం	ములుగు
జి.రాంకుమార్	కొత్తగూడెం	వరంగల్ (డీఐజీ కార్యాలయం)
బి.సైదులు	ఇల్లందు	వరంగల్ రూరల్
డి.సుజన్కుమార్	ఖమ్మం	పరకాల
పి.యామిని	ఖమ్మం	ఏఆర్సీ వరంగల్
ఎ.గిరిధర్	మధిర	నర్సంపేట
జి.నరేంద్ర	ఖమ్మం	ఖిలా వరంగల్
డి.ఆనంద్	కొల్లూరు	వరంగల్ జిల్లా కార్యాలయం
వి.ప్రభాకర్రావు	సత్తుపల్లి	వర్ధన్నపేట

బల్దియాలో బదిలీల పర్వం

▸ 4 ఏఈలు 26 మంది పీహెచ్ వర్కర్లకు స్థానచలనం

వరంగల్ కార్పొరేషన్, జూలై 31: గ్రేటర్ వరంగల్ పరిధిలో సాధారణ బదిలీలలో భాగంగా 4 గురు ఏఈలను 26 మంది పీహెచ్ (పబ్లిక్ హెల్త్) వర్కర్లను బదిలీ చేస్తూ బుధవారం బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఉత్తర్వులు జారీ చేశారు. ఏఈలలో అరవింద, రమ్యకృష్ణ, రోజారాణి, రాజేశ్వరీలను వివిధ ప్రాంతాలకు బదిలీ చేశారు. అదే విధంగా 4వ తరగతి ఉద్యోగుల విభాగంలో 3 శానిటరీ జవాన్లు, 6 అటెండర్లు, 1 లైన్మెన్, 1 వాచ్మెన్, 2 పంప్ఆపరేటర్లు, 13 మంది పబ్లిక్ హెల్త్ (పీహెచ్) వర్కర్లులకు పరకాల మున్సిపాలిటీకి స్థానచలనం కలిగించారు. వీరిస్థానంలో ఇంకా ఎవరినీ భర్తీ చేయలేదు. అదే విధంగా ఇటీవల బల్దియా నుంచి బదిలీపై వెళుతున్న సీపీ వెంకన్న, అకౌంట్స్ అధికారి వెంకటేశ్వర్లు, ఈఈ బీఎల్ శ్రీనివాస్, డీఈలు సంజయ్, ఇర్షద్ జహాన్లకు బదిలీ ఆర్డర్లు అందించారు. బుధవారం బదిలీ ఐన సిబ్బంది ఒకటి, రెండు రోజుల్లో రిలీవ్ ఆర్డర్లను తీసుకుని బదిలీ స్థానాల్లో రిపోర్టు చేయాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.

ఎంజీఎం హెడ్ నర్సులు..

వరంగల్ మెడికల్, జూలై 31: ఎంజీఎం ఆస్పత్రిలో పని చేస్తున్న హెడ్ నర్సులు బదిలీపై ఆదిలాబాద్కు బదిలీ అయ్యారు. హెడ్ నర్సులు మల్టీజోన్ కావడంతో ఎక్కువ మంది ఆదిలాబాద్ రిమ్స్కు బదిలీ అయ్యారు. బుధవారం సాయంత్రం ఉత్తర్వులు విడుదలయ్యాయి. ఆదిలాబాద్ నుంచి హెడ్ నర్సులు ఎంజీఎంకు బదిలీపై వచ్చారు. ఇప్పటికే ఎంజీఎంలో ప్రొఫెసర్ల నుంచి మొదలుకొని స్టాఫ్నర్సుల వరకు భారీ సంఖ్యలో బదిలీలు జరిగాయి. కాగా, ఆగస్టు ఒకటి నుంచి బదిలీలపై నిషేధం విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబరు 87ను బుధవారం విడుదల చేసింది.

తహసీల్దార్లకు స్థానచలనం

హనుమకొండ కలెక్టరేట్, జూలై31: హనుమకొండ జిల్లాలో పని చేస్తున్న పలువురు తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, సీనియర్ అసిస్టెంట్లను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఖమ్మం జిల్లాలో పని చేస్తున్న గౌరీశంకర్ బదిలీపై హనుమకొండ కలెక్టర్లో తహసీల్దార్గా నియామకం అయ్యారు. కలెక్టరేట్లో తహసీల్దార్గా పనిచేస్తున్న సురేష్ కమలాపూర్ తహసీల్దార్గా బదిలీ చేశారు. హనుమకొండ జిల్లాలో పనిచేస్తున్న ఐదుగురు డిప్యూటీ తహసీల్దార్లను, ముగ్గురు సీనియర్ అసిస్టెంట్లను పాలనాదృష్ట్యా బదిలీ చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు.

మార్కెటింగ్ శాఖలో...

వరంగల్ వ్యవసాయం, జూలై 31: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా మార్కెటింగ్ శాఖలో ఇద్దరు డీఎంవోలకు, ఇద్దరు అకౌంటెంట్లకు, 10మంది గ్రేడ్-2 కార్యదర్శులకు స్థాన చనలం కలిగింది. ఈ మేరకు బుధవారం మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీల వివరాలిలా ఉన్నాయి.

ఇద్దరు డీఎంవోలు

మార్కెటింగ్ శాఖ ప్రధాన కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్గా పని చేస్తున్న అనురాధను వరంగల్ డీఎంవో(డిస్ట్రిక్ట్ మార్కెటింగ్ ఆఫీసర్)గా బదిలీ చేశారు. అలాగే నల్గొండ డీఎంవోగా పనిచేస్తున్న ఎంఏ అలీంను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఎంవోగా బదిలీ చేశారు.

ఇద్దరు అకౌంటెంట్లు

ఇద్దరు అకౌంటెంట్లకు స్థాన చలనం కలిగింది. గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీలో అకౌంటెంట్గా పనిచేస్తున్న జి.సుకన్యను వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి బదిలీ అయ్యారు. అదేవిధంగా వరంగల్ మార్కెట్లో అకౌంటెంట్గా పనిచేస్తున్న రాజ్కుమార్ను గడ్డి అన్నారం మార్కెట్ కమిటీకి బదిలీ చేశారు.

10 మంది గ్రేడ్-2 కార్యదర్శులు..

ఖమ్మం మార్కెట్ గ్రేడ్-2 కార్యదర్శిగా పనిచేస్తున్న బి.బజరును ఏన్కూర్ మార్కెట్కు, గడ్డిఅన్నారం మార్కెట్లో గ్రేడ్-2 కార్యదర్శిగా పనిచేస్తున్న సి.వెంకటలక్ష్మిని వలిగొండ మార్కెట్కు బదిలీ చేశారు. పరిగి మార్కెట్ కమిటీలో గ్రేడ్-2 కార్యదర్శిగా పనిచేస్తున్న ఆర్.సుదర్శన్రావును భువనగిరి మార్కెట్కు, భువనగిరి మార్కెట్లో గ్రేడ్-2 కార్యదర్శిగా పనిచేస్తున్న డి.అజిత్రావును వరంగల్ మార్కెట్కు, హుజూర్నగర్ మార్కెట్లో గ్రేడ్-2 కార్యదర్శిగా పనిచేస్తున్న డి.ప్రభాకర్ను హుస్నాబాద్ మార్కెట్కు, నిజామాబాద్ మార్కెట్లో గ్రేడ్-2 కార్యదర్శిగా పని చేస్తున్న విజయ్కిషోర్ను పరిగి మార్కెట్కు, ఏన్కూర్ మార్కెట్లో గ్రేడ్-2 కార్యదర్శిగా పనిచేస్తున్న ఎస్.శ్రీనివాస్రావును నూగూరు(చర్ల) మార్కెట్కు, వలిగొండ మార్కెట్లో గ్రేడ్-2 కార్యదర్శిగా పనిచేస్తున్న ఎండి.వహీద్ను గడ్డిఅన్నారం మార్కెట్కు, హుస్నాబాద్ మార్కెట్లో గ్రేడ్-2 కార్యదర్శిగా పనిచేస్తున్న వి.సృజన్బాబును ఖమ్మం మార్కెట్కు, నూగూరు(చర్ల) మార్కెట్లో గ్రేడ్-2 కార్యదర్శిగా పనిచేస్తున్న ఎంఏ గనీని హుజూర్నగర్ మార్కెట్కు బదిలీ చేశారు.

డిగ్రీ కళాశాల అధ్యాపకుల బదిలీ

▸ ఉమ్మడి వరంగల్లో దాదాపు 200 స్థాన చలనం

కేయూ క్యాంపస్, జూలై 31: ఉమ్మడి వరంగల్ వ్యాప్తంగా దాదాపు 200 డిగ్రీ కళాశాల అధ్యాపకుల బదిలీ జరిగాయి. ప్రస్తుతం పనిచేస్తున్న కళాశాలల నుంచి బదిలీ పొందిన అధ్యాపకులందరూ బుధవారం రిలీవ్ ఆర్డర్లు పొందారు. అత్యధికంగా హనుమకొండ కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి 51 మంది, పింగళి మహిళ డిగ్రీకళాశాల నుంచి 27 మంది, నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి 27 మంది, రంగశాయిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహబూబాబాద్, వర్ధన్నపేట, తొర్రూరు, మర్రిపెడ బంగ్లా, ఏటూరునాగారం, ములుగు, పరకాల, జనగామ, ములుగు ప్రభుత్వ డిగ్రీకళాశాల నుంచి దాదాపు 200 మంది అధ్యాపకులు బదిలీ అయ్యారు. హనుమకొండ నుంచి ఎక్కువ మంది అధ్యాపకులు జమ్మికుంట, సిద్ధి పేట, గజ్వేల్, గోదావరిఖని, తొర్రూరు, మహబూబాబాద్, వర్ధన్నపేట కళాశాలకు బదిలీపై వెళ్లారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని చాలామంది అధ్యాపకులు పింగళి, కేడీసీ, రంగశాయిపేట, నర్సంపేట, పరకాల, ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బదిలీపై వచ్చారు. వీరంతా గురువారం కొత్తగా పోస్టింగ్ పొందిన కళాశాలల్లో జాయిన్ కానున్నారు. బదిలీలు పొందిన వారిలో మహబూబాబాద్, మర్రిపెడ బంగ్లా, జనగామ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాళ్లు కూడా ఉన్నట్లు సమాచారం. ఇటీవల కాంట్రాక్టు అధ్యాపకులుగా ఉండి రెగ్యులరైన అధ్యాపకులకు బదిలీల్లో అవకాశం కల్పించలేదు.






ఆర్టీసీ కండక్టర్పై ప్రయాణికురాలి దాడి

▸ బానెట్పై కూర్చోవద్దన్నందుకు ఆగ్రహం
▸ ములుగు పోలీస్స్టేషన్లో ఫిర్యాదు


కండక్టర్ కమలాకర్రెడ్డిపై దాడిచేస్తున్న మహిళ, ఆమె కుమారుడు

ములుగు, జూలై 31: బానెట్పై కూర్చోవద్దన్నందుకు ఆగ్రహించిన ఓ మహిళ తన కుమారుడితో కలిసి ఆర్టీసీ కండక్టర్పై దాడిచేసింది. ములుగు జిల్లా మల్లంపల్లి వద్ద బుధవారం సాయంత్రం ఈ ఘటన చోటుచేసుకుంది. కండక్టర్ సి.హెచ్.కమలాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్-2 డిపోకు చెందిన ఆర్టీసీ ఎక్స్ప్రెస్ బస్సు (టీఎ03టీ 0459) హైదరాబాద్ నుంచి ఏటూరునాగారం వెళ్తున్న క్రమంలో హనుమకొండ జిల్లా ఆత్మకూరులో ఓ మహిళ ఎక్కింది. బస్సులో సుమారు 70మంది ప్రయాణికులు ఉండగా, సీట్లు లేకపోవడంతో డ్రైవర్ పక్కన ఉన్న బానెట్పై కూర్చుంది. అక్కడ కూర్చోవడం ప్రమాదకరమని, బస్సులోపలికి వెళ్లాలని డ్రైవర్ కార్తీక్, కండక్టర్ సీహెచ్.కమలాకర్ సదరు మహిళకు సూచించారు. దీంతో ఆగ్రహానికి గురైన ఆమె కండక్టర్ను దుర్భాషలాడింది. దీంతో బస్సును నిలిపిన డ్రైవర్, కండక్టర్ ఆత్మకూరు పోలీస్స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఆ మహిళను అక్కడే దించి బయ ల్దేరారు. అయితే తన కుమారుడితో కలిసి ద్విచక్రవాహనంపై బస్సును వెంబడించి ములుగు మండలం మల్లంపల్లి వద్ద ఆపారు. ఆ మహిళ కండక్టర్పై చెప్పులేపగా వెంట వచ్చిన ఆమె కుమారుడు చేయి చేసుకున్నాడు. ఈ దాడి దృశ్యాలను డ్రైవర్ తన సెల్ఫోన్లో రికార్డు చేశారు. అనంతరం ములుగుకు వచ్చి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆర్టీసీ కండక్టర్పై దాడిచేసిన ఘటనలో ప్రయాణికురాలు సుక్క లలిత, ఆమె కుమారుడు దినేష్పై ములుగు పోలీసులు కేసు నమోదు చేశారు. కండక్టర్ కమలాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై-2 రామకృష్ణ తెలిపారు. కండక్టర్పై దాడిచేసిన మహిళ స్వగ్రామం ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురమని తెలుస్తోంది.


బస్సు కండక్టర్ కమలాకర్


ఎత్తిపోతలు ఎలా?!

5వ పేజీ తరువాయి

నుంచి వంగాలపల్లి, మల్లక్కపల్లి, ధర్మారం వరకు మూడో లిఫ్టు పనులు పూర్తి చేయాల్సి ఉంది. వీటితో ఇంకా 3వేల ఎకరాలకు పైగా భూసేకరణ చేయాల్సి ఉంది. పైవీటన్నింటికీ మరో రూ.3,588కోట్ల నిధులు అవసరంగా అధికారులు గుర్తించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. అయితే ప్రభుత్వం బడ్జెట్లో నిధులు కేటాయించకపోవటంతో ఈ ఏడాది కూడా పూర్తిస్థాయిలో దేవాదుల ఎత్తిపోతలపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

బడ్జెట్లో ప్రాధాన్యత ఏదీ?

ఉమ్మడి వరంగల్ జిల్లాలో కీలకమైన ప్రాజెక్టుల్లో దేవాదుల మొదటిది. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుమారు 5లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుంది. అయితే 20ఏళ్లుగా ఏ ప్రభుత్వం కూడా ఆశించిన స్థాయిలో నిధులు కేటాయింపులు ఉండటం లేదు. దీంతో దేవాదుల ప్రాజెక్టు అంచనాలు పెరుగుతున్నాయి. ఇప్పటికే రూ.13,911.88కోట్ల నిధులను ఖర్చు చేయగా, 2023లో ప్రాజెక్టు అంచనా బడ్జెట్ను రూ.17వేల కోట్లకు పెంచారు. కాగా, ఇంజనీర్లు పంపించిన నివేదికపై ఇటీవల భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి నేతృత్వంలో సమీక్ష నిర్వహించారు. నగర ప్రాంతంలో భూసేకరణతో పాటు మరికొన్ని పనులను మినహాయించి రూ.625కోట్లతో దేవాదుల మూడోదశ నీటిని ఎత్తిపోసేలా ప్రణాళిక రూపొందించారు. రూ.1,000కోట్ల లోపు బడ్జెట్తో పూర్తి అయ్యే ప్రాజెక్టులను గుర్తించి 2025 మార్చిలోగా పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వీటిలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని భావించినప్పటికీ బడ్జెట్లో నిధుల కేటాయింపులే లేకపోవటంతో రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. కేవలం రూ.78.04కోట్లు దేవాదుల ప్రాజెక్టు నిర్వహణ, ఇతర ఖర్చుల కోసం కేటాయింపులు చేసింది. అలాగే సమ్మక్క బ్యారేజీ కోసం రూ.30.05కోట్లు మంజూరు చేసింది. దీంతో దేవాదుల పనులకు ఈ ఏడాది కూడా నిధుల కొరత తప్పదనే చర్చ జరుగుతోంది. ఫలితంగా మూడో దశ దేవాదుల పనులు పూర్తి అయినప్పటికీ 6లక్షల ఎకరాలకు సాగునీరు అందించటం సాధ్యం కాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ ప్రాధాన్యత ప్రాజెక్టుల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి ఒక్క ప్రాజెక్టుకు కూడా ప్రాధాన్యత ఇవ్వకపోవటంపై ఓరుగల్లు నేతల తీరుపై రైతుల్లో అసంతృప్తి వ్యక్తం అవుతోంది. పొరుగున ఉన్న ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు భారీగా ప్రాజెక్టులకు నిధులు కేటాయింపులు జరిగితే, ఉమ్మడి వరంగల్కు మాత్రం సాగునీటి ప్రాజెక్టులకు నిధుల కొరత ఉండటంపై ఆందోళన వ్యక్తం అవుతోంది.





ఆధునిక సాగు పద్ధతులతో రైతులకు మేలు

వరంగల్ చాంబర్ అధ్యక్షుడు రవీందర్రెడ్డి ● మార్కెట్లో వ్యవసాయ పరికరాల ప్రదర్శన


సబ్సిడీపై పవర్ టిల్లర్ కొనుగోలు చేసిన రైతుకు బిల్లు అందిస్తున్న రవిందర్రెడ్డి, నిర్మల

వరంగల్ వ్యవసాయం, జూలై 31: వ్యవసాయ రంగంలో మ్యాన్ పవర్ తగ్గిన నేపథ్యంలో ఆధునిక సాగు పద్ధతుల ద్వారా అధిక ఆదాయం పొందే అవకాశాలున్నాయని వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్రెడ్డి అన్నారు. బుధవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ఆవరణలోని మన అగ్రిటెక్లో లబ్ధి అర్జున్ సంస్థ ఆధ్వర్యంలో వ్యవసాయ పరికరాల ప్రదర్శన, రైతులకు సబ్సిడీపై విక్రయించగా, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా బొమ్మినేని రవీందర్రెడ్డి, మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి పోలెపాక నిర్మల హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. రవీందర్రెడ్డి, నిర్మలకు మన అగ్రిటెక్ సంస్థ నిర్వాహకుడు రమేష్ వ్యవసాయ సాగు విధానంలో ఆధునిక పరికరాల గురించి వివరించగా వాటిని పరిశీలించి రైతులకు మంచిగా పనికి వస్తాయని సంతృప్తి చెందారు. ఈ సందర్భంగా రవీందర్రెడ్డి, నిర్మల మాట్లాడుతూ.. వ్యవసాయం పట్ల ఆసక్తి తగ్గుతున్న యువతతో సాగు చేయించేందుకు కంపెనీలు ఆధునిక పరికరాలను రూపొందిస్తున్నాయన్నారు. పది మంది చేయాల్సిన పనిని ఒక యంత్రం గంటలో చేసే విధంగా రూపొందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఏనుమాముల సీఐ పులి రమేష్, గ్రేడ్-2 కార్యదర్శి రామోజు రాము, మార్కెట్ అధికారులు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బంజారా బాషను 8వ షెడ్యూల్లో చేర్చాలి

▸ సంత్ సేవాలాల్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్పై ఏర్పాటు చేయాలి
▸ మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్ డిమాండ్


మాట్లాడుతున్న ప్రొఫెసర్ సీతారాం నాయక్

హనుమకొండ, జులై 31, (ఆంధ్రజ్యోతి): బంజారా లంబాడీల భాషను రాజ్యంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలని మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం ప్రశాంత్ నగర్లోని తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో 12కోట్ల మంది బంజారాలు మాట్లాడే భాషకు తగిన గుర్తింపు లేదని విచారం వ్యక్తం చేశారు. భాషకు లిపి లేకబంజారాలు చరిత్రలో వెనుబడి పోయారని, వారి చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు గ్రంథస్తం కాలేక క్రమంగా కనుమరగయ్యే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. బంజారాల భాషకు లిపి లేకపోవడం వల్లనే బంజారాల విశిష్టత ప్రపంచానికి తెలియకుండా పోయిందని విచారం వ్యక్తం చేశారు. మిగతా ప్రజల్లాగా కాకుండా బంజారాలు ఎక్కడ ఉన్నా ఒకే భాషను ఒకే రీతిన మాట్లాడుతారన్నారు. తక్కువ జనాభా వున్న ఇతర ప్రజల భాషకు తగిన గుర్తింపు ఉండీ.. బంజారా భాషకు లేకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా బంజారాల భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చడం ద్వారా తగిన గుర్తింపు ఇవ్వాలని ఆయన కోరారు. బంజార లంబాడీల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన తీజ్ పండుగ ప్రాముఖ్యత కోల్పోయే పరిస్థితి ఉందని ప్రొఫెసర్ సీతారాం విచారం వ్యక్తం చేశారు. ఆర్థికభారం, అవగాహనలోపంతో తీజ్ పండుగ జరుపుకోలేని తండాలు ఎన్నో ఉన్నాయన్నారు. బంజారాల ఏకైన తీజ్ పండుగను కాంగ్రెస్ ప్రభుత్వమైనా గుర్తించి, తగిన ప్రాధాన్యత ఇచ్చి కాపాడాలని కోరారు.

తీజ్ను ట్యాంక్ బండ్లో నిమజ్జనానికి ప్రభుత్వం అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. బంజరాల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలని గత ప్రభుత్వంలో తాను మాట్లాడినందుకు రాజకీయంగా తనను భ్రష్టుపట్టించారని, గిరిజన హక్కుల గురించి ప్రశ్నించినందుకు తొక్కిపెట్టారన్నారు. బంజారాల ఆరాధ్యదైవమైన సంత్సేవాలాల్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

అంతేకాకుండా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను దేశవ్యాప్తంగా నిర్వహించాలన్నారు. తీజ్ నిమజ్జనం, భాషను 8వ షెడ్యూల్లో ఉంచడం, సంత్సేవాల్ విగ్రహం ట్యాంక్ బండ్పై పెట్టడపై అసెంబ్లీలో ఏకవాక్య తీర్మానం చేయాలని సీతారాం నాయక్ డిమాండ్ చేశారు.

అమరుల సంస్మరణ సభను విజయవంతం చేయాలి

శంభునిపేట, జూలై 31: చుండూరులో అసువులు బాసిన దళిత అమరవీరుల 33వ వర్ధంతి యాది సభను విజయవంతం చేయాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. వరంగల్‌లోని శంభునిపేట జంక్షన్‌లో బుధవారం ప్రజాకవులు, కళాకారుల స్మారక కమిటీ రాష్ట్ర కన్వీనర్ గడ్డం శరత్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కేడల ప్రసాద్ ఆధ్వర్యంలో సంస్మరణ సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 6వ తేదీన నగరంలోని క్రిస్టియన్ కాలనీలోని తెలంగాణ జంక్షన్ వద్ద సంస్మరణ సభను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా యుద్ధనౌక గద్దర్, ఉర్దూ దినపత్రిక ఎడిటర్ జహీరుద్దీన్ అలీఖాన్‌ల ప్రథమ వర్ధంతి సందర్భంగా ఈ సభను ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు పెద్దసంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల ఐక్యవేదిక గౌరవ అధ్యక్షుడు బుల్లెట్ వెంకన్న, స్మారక కమిటీ రాష్ట్ర కోకన్వీనర్ సుదమల్ల అశోక్, పోగుల కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాలలో బదిలీలు

ప్రిన్సిపాల్‌గా అనసూయ బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపాల్

గిర్మాజీపేట, జూలై 31: వరంగల్ అనంతలక్ష్మి ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల రెగ్యులర్ ప్రిన్సిపాల్‌గా డాక్టర్ అనసూయ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా హైదరాబాద్ డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు(బీఆర్‌కేఆర్) ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల ప్రిన్సిపాల్ అనసూయ వరంగల్ అనంతలక్ష్మి ప్రభుత్వ ఆయు ర్వేద వైద్య కళాశాల రెగ్యులర్ ప్రిన్సిపాల్‌గా బదిలీ అయ్యారు. ప్రస్తుత ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌కుమార్ నుంచి డాక్టర్ అనసూయ బాధ్యతలు తీసుకున్నారు. అలాగే హైదరాబాద్ నుంచి బదిలీపై వచ్చిన ప్రసూతి విభాగం ప్రొఫెసర్ డాక్టర్ నాగలక్ష్మి, స్వస్థవిత్త విభాగం ప్రొఫెసర్ డాక్టర్ విజయ్ గణేష్‌రెడ్డి, ఆర్ఎస్‌బీకే విభాగం ప్రొఫెసర్ డాక్టర్ శైలేష్‌నాథ్ సక్సెనా, ఆర్‌వీవీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీకృష్ణ, శాల్య విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకటరమణ, ద్రవ్యగుణ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బాబురావులు కూడా బుధవారం బాధ్యతలు చేపట్టారు. ప్రిన్సిపాల్ డాక్టర్ అనసూయకు కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, ప్రభుత్వ ఆయుర్వేద బోధన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి.పద్మావతిలు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. కళాశాల ప్రమాణాలు పెంచే దిశగా బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు సహకరించాలని ప్రిన్సిపాల్ అనసూయ కోరారు. వరంగల్ నగరానికి చెందిన డాక్టర్ అనసూయ గతంలో వరంగల్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాలలో పనిచేసి హైదరాబాద్‌కు వెళ్లి తిరిగి వరంగల్‌కు రెగ్యులర్ ప్రిన్సిపాల్‌గా వచ్చారు. ఇదిలా ఉండగా వరంగల్ అనంతలక్ష్మి ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ సులోచన, డాక్టర్ రవిందర్, అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ ఎ.శ్రీధర్ హైదరాబాద్ బీఆర్‌కేఆర్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాలకు బదిలీ అయ్యారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

మట్టెవాడ, జూలై 31: రౌడీ షీటర్లు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ హెచ్చరించారు. బుధవారం సాయంత్రం వరంగల్ మట్టెవాడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు ఏసీపీ కౌన్సెలింగ్ నిర్వహించి మాట్లాడారు. ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగించినా, భూకబ్జాలు, సెటిల్‌మెంట్లలో తలదూర్చినా ఉపేక్షించేది లేదన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై నిరంతరం పోలీసుల నిఘా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో మట్టెవాడ ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఈవోను సత్కరించిన అమ్మవారిపేట జాతర కమిటీ

శంభునిపేట, జూలై 31: నగరంలోని నాగేంద్రస్వామి ఆలయ ఈవోగా విధులు నిర్వహించిన కమలాదేవి బుధవారం పదవీ విరమణ పొందారు. కమలాదేవి అమ్మవారిపేట సమ్మక్క-సారలమ్మ జాతరకు ఈవోగా పనిచేశారు. ఈ సందర్భంగా జాతర కమిటీ బాధ్యులు నాగేంద్రస్వామి ఆలయంలోని కార్యాలయంలో ఆమెను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో దాసి రాందేవ్, బైరి నాగరాజు, ఆవునూరి కుమారస్వామి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సీకేఎం ఆస్పత్రిలో సమస్యలు పరిష్కరించాలి

వరంగల్ కలెక్టరేట్, జూలై 31: వరంగల్‌లోని సీకేఎం ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) నాయకులు బుధవారం జిల్లా కలెక్టర్ సత్యశారదకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ జిల్లాల్లో అతి పెద్దదైన సీకేఎం ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రికి వివిధ ప్రాంతాల నుంచి మహిళలు అధికసంఖ్యలో వైద్యానికి వస్తుంటారని తెలిపారు. ఇలాంటి ఆస్పత్రిలో గత మూడేళ్లుగా బాలింతలకు కిట్లు అందడం లేదన్నారు. బాలింతలకు సరైన బెడ్లు లేకపోవడంతో ఎంజీఎంకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని చెప్పారు. దీంతోపాటు ఆస్పత్రిలో మంచినీటి సౌకర్యం లేక రోగులు, వారి సహాయకులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సీకేఎం ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆ వినతిలో పేర్కొన్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు టి.భవాని, ఎస్.రేణుక, బి.సంగీత, ఎండి.బేగం తదితరులు పాల్గొన్నారు.

వైద్యసేవలు అందించడంలో నిర్లక్ష్యం వద్దు

- కలెక్టర్ డాక్టర్ సత్యశారద
- ఉర్సు ప్రసూతి ఆస్పత్రి, రంగశాయిపేట పీహెచ్‌సీ తనిఖీ



ఉర్సు ప్రసూతి ఆస్పత్రిని పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యశారద

శంభునిపేట, జూలై 31: అనారోగ్యంతో ఆస్పత్రికి వచ్చే ప్రజలకు వెంటనే వైద్యసేవలు అందించడంలో నిర్లక్ష్యంచేస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అన్నారు. నగరంలోని 42వ డివిజన్‌లో గల ఉర్సు ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి, రంగశాయిపేట, యూపీహెచ్‌సీలను కలెక్టర్ బుధవారం తనిఖీ చేశారు. సీకేఎం ఆస్పత్రికి అనుసంధానంగా ఉన్న ఉర్సు ప్రసూతి ఆస్పత్రిలో పరిసరాలను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. ఆస్పత్రిలో వైద్యులు లేకపోవడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సీకేఎం ఆస్పత్రి పర్యవేక్షకులకు రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని లేనట్లయితే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతకుముందు రంగశాయిపేట యూపీహెచ్‌సీని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. మందులు సరైన క్రమంలో అమర్చకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఆసమయంలో ఆరోగ్యం కేంద్రం వైద్యురాలు వేదవితో పాటు ఫార్మాసిస్టు పి.సతీష్‌కుమార్ లేకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుబాటులో లేని డాక్టర్, ఫార్మాసిస్టుకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.

మరో ప్రాంతంలో వైద్య సేవల్లో డాక్టర్..

కలెక్టర్ తనిఖీ చేసిన సమయంలో రంగశాయిపేట యూపీహెచ్‌సీ వైద్యురాలు వేదవి ఆరోగ్య కేంద్రం పరిధిలోని కాశికుంట ప్రాంతంలో వైద్యసేవలు అందించేందుకు వెళ్లారు. బుధవారం కాశికుంటలో యాంటీమెటల్ కేర్, వ్యాక్సినేషన్ డ్రైవ్ చేపట్టారు. అదే సమయంలో కలెక్టర్ తనిఖీ చేసినట్లు సమాచారం.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

గీసుగొండ, జూలై 31: మండలంలోని మంగలితండాకు చెందిన నునావత్ సురేష్(25) అనే యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన ప్రకారం... సురేష్ కొన్నేళ్లుగా మానసిక పరిస్థితి సరిగా లేక పలుమార్లు ఆత్మహత్యాయత్నానికి పాలుపడ్డాడు. ఈనెల 27న కూడా సురేష్ ఎలుకల మందును కూల్‌డ్రింక్‌లో కలుపుకొని తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. మృతుడి తండ్రి రాజు ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బాబులాల్ తెలిపారు.

వరంగల్ రైల్వే ప్లాట్‌ఫారంపై గుర్తు తెలియని వృద్ధుడి మృతి



గిర్మాజీపేట, జూలై 31: వరంగల్ రైల్వే స్టేషన్‌లోని మొదటి ప్లాట్‌ఫారంపై పార్సిల్ కార్యాలయం సమీపంలో గుర్తు తెలియని వృద్ధుడి(58) మృతదేహం బుధవారం ఉదయం కనిపించిందని వరంగల్ జీఆర్‌పీ సీఐ జి.నరేష్ తెలిపారు. మృతుడు 5 అడుగుల 6 అంగుళాల ఎత్తు, తెల్లని తల వెంట్రుకలు, గడ్డం, మీసాలు, ఎడమ చేతిపై పుట్టుమచ్చ కలిగి తెలుపు రంగు ప్యాంటు, బ్రౌన్, ఎల్లో, వైట్, బ్లాక్, ఆరెంజ్ రంగులతో కూడిన డబ్బాల ఫుల్‌షర్టు, రెండు వరుసల నల్లని మొలతాడు ధరించి ఉన్నాడని చెప్పారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు, రైల్వే టికెట్ లభించలేదని, మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీలో భద్రపరిచినట్లు సీఐ తెలిపారు. అనారోగ్యంతో మృతి చెందినట్లుగా ఉందని, హెడ్‌కానిస్టేబుల్ కె.భాస్కర్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చెప్పారు. బంధువులు, కుటుంబ సభ్యులు వరంగల్ జీఆర్‌పీ ఫోన్ నంబర్లు 9440361941/8712658585ను సంప్రదించాలని కోరారు.

మనుగొండలో పొలంబాట

గీసుగొండ, జూలై 31: మండలంలోని మనుగొండలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మధుసూదన్‌రావు మాట్లాడుతూ పొలంబాటలో వ్యవసాయ భూముల్లో వదులుగా, వంగిపోయిన విద్యుత్ స్తంభాలను సరిచేయటంతో పాటు స్తంభాలకు అనుకొన్న చెట్ల కొమ్మలను తొలగించటం జరుగుతుందన్నారు. రైతులు విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని కోరారు. రైతులకు ట్రాన్స్‌ఫార్మర్లు, కెపాసిటర్ల వాడకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఈలు ఆనందం, భిక్షపతి, ఏఈ సంపత్‌రెడ్డి, నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న నిందితుల అరెస్టు

కరీమాబాద్, జూలై 31: నగరంలోని మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి తరలిస్తున్న ఇద్దరు నిందితులను బుధవారం పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు. సీఐ తెలిపిన ప్రకారం... బుధవారం మధ్యాహ్నం 12గంటలకు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న మిల్స్‌కాలనీ పోలీసులు ఖిలావరంగల్ పడమరకోట హనుమాన్ ఆలయం వద్దకు చేరుకున్నారు. అదే సమయంలో ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా అదుపులోకి తీసుకున్నారన్నారు. వారి వద్ద ఉన్న సంచిని పరిశీలించగా గంజాయి ఉన్నట్లు గుర్తించారు. నిందితులను విచారించగా కరీమాబాద్ కాశీకుంట ప్రాంతానికి చెందిన మహ్మద్ సమీర్, కరీమాబాద్, సిద్ధార్థనగర్‌కు చెందిన కోల శ్రావణ్ జల్సాలకు అలవాటుపడి గంజాయిని విక్రయించాలని అనుకున్నట్లు చెప్పారు. రెండు రోజుల క్రితం గంజాయి కోసం ఐనవోలు మండలం కొండపర్తి గ్రామానికి చెందిన బుంగ కల్యాణ్ అనే వ్యక్తి నుంచి రూ.5 వేలకు 1కిలో గంజాయి కొనుగోలు చేసినట్లు తెలిపారు. దానిని విక్రయించేందుకు ఖిలావరంగల్‌కు రాగా పెట్రోలింగ్ పోలీసులకు చిక్కడంతో 960 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.24వేలు ఉంటుందని సీఐ పేర్కొన్నారు.

బట్టల బజార్ బ్రిడ్జి రోడ్డుపై గుంతలు

- చెత్తా చెదారంతో నిండి ఉన్నదారి
- ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు



బ్రిడ్జి రహదారిపై మధ్యలో గుంతలు



బ్రిడ్జి పక్కన ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

వరంగల్ చౌరస్తా, జూలై 31: నగరంలోని బట్టల బజార్ నుంచి అండర్ బ్రిడ్జి, కరీమాబాద్ వరకు 'వై' ఆకారంలో ఉన్న ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై గుంతలు ఏర్పడ్డాయి. బ్రిడ్జి నిర్మాణం జరిగి కొన్నేళ్లుగా కాగా ఇనుప చువ్వలు కనిపించడంతో పాటు గుంతలతో దెబ్బతింది. ఫ్లై ఓవర్‌పై వెళ్లే ప్రయాణికులకు ఈ గుంతలు ఇబ్బందికరంగా మారాయి. వేగంగా వెళ్లే వాహనాలు ఈ గుంతల్లో పడడంతో దెబ్బతింటున్నాయి. ఫ్లై ఓవర్ పక్కన రెండు వైపులా విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయి. పాదాచారులు, వాహనదారులు వెళ్లే క్రమంలో విద్యుత్ వైర్లు తగిలి ప్రమాదం సంభవించే అవకాశాలు ఉన్నాయని పలువురు వాపోతున్నారు. వర్షపు నీరు బ్రిడ్జిపై ఆగడం, చెత్తా చెదారంతో పలుచోట్ల పేరుకుపోవడం సంఘటనలు ఉన్నాయి. అధికారులు ఎవరు కూడా దీన్ని పట్టించుకోవడం లేదంటున్నారు. బట్టల బజార్ బ్రిడ్జి ఎక్కే క్రమంలో స్పీడ్ బ్రేకర్లు లేక ప్రతీ రోజు ప్రమాదాలు జరగడం, నిత్యం రద్దీతో ఇబ్బందికరంగా ఆ ప్రాంతం ఉంది. అధికారులు స్పందించి బ్రిడ్జిపై మరమ్మతులు చేపట్టి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

గీసుగొండ, జూలై 31: మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన చిన్నపెల్లి మల్లమ్మ, రాంనగర్‌కు చెందిన కర్నాటి నాగిరెడ్డి, నమిండ్ల స్నేహలతలు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. పారిశ్రామికవేత్త అల్లం బాలకిశోర్‌రెడ్డి ఒక్కో కుటుంబానికి రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని పంపించగా కాంగ్రెస్ నాయకులు బుధవారం అందచేశారు. కార్యక్రమంలో అల్లం మర్రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా వంటల మల్లమ్మ

కరీమాబాద్, జూలై 31: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వరంగల్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా కరీమాబాద్ ప్రాంతానికి చెందిన వంటల మల్లమ్మ నియామకం అయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశానుసారం జిల్లా అడహక్ మహిళా కమిటీని ఏర్పాటు చేసినట్లు మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా మహిళా విభాగం కమిటీలో అధ్యక్షురాలిగా వంటల మల్లమ్మ, ఉపాధ్యక్షురాలిగా స్వరూప, శాడ సరితారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మోహిణి గాట్‌లు నియమితులైనట్లు ఆమె తెలిపారు. వీరి పదవీ కాలం రెండు సంవత్సరాలు ఉంటుందని జ్యోతిరెడ్డి తెలిపారు.

పెరిగిన తేజ మిర్చి ధర

- ఏనుమాముల మార్కెట్‌లో క్వింటాకు రూ.18,200

వరంగల్ వ్యవసాయం, జూలై 31: వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం తేజ రకం(ఏసీ) మిర్చి ధర పెరిగింది. మంగళవారం క్వింటాకు రూ.17,300 పలకగా బుధవారం రూ.18,200 ధర పలికింది. దీంతో క్వింటాకు సుమారు రూ.900 పెరిగింది. ఇటీవల కాలంలో తేజ రకం మిర్చికి క్వింటాకు రూ.900 ధర పెరగడం ఇదే తొలిసారి కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా పత్తి కూడా మంగళవారంతో పోలిస్తే బుధవారం క్వింటాకు రూ.70 పెరిగి రూ.7,130 పలికింది.

ప్రతీ రోజు ఈ-వేలం పాటలు : సీసీఐ

వరంగల్ వ్యవసాయం, జూలై 31: కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) ప్రస్తుతానికి ప్రతీ రోజు రెండు ఈ-వేలం పాటలను నిర్వహిస్తుందని సీసీఐ జనరల్ మేనేజర్ అర్జున్ దవే బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకటి టెక్స్‌టైల్ మిల్లుల కోసం కాగా, రెండవది అన్ని వర్గాల కొనుగోలుదారుల కోసం ఈ-వేలం పాటలు నిర్వహిస్తుందన్నారు. సెప్టెంబరు 30తో కాటన్ సీజన్‌లో మిగిలిన కాటన్ అవసరాలను పొందేందుకు వీలుగా, సీసీఐ డెలివరీ వ్యవధిని ఆగస్టు 1 నుంచి 60 రోజుల పాటు పొడిగించబడింది. కొనుగోలుదారులు సీసీఐ వెబ్‌సైట్ ద్వారా కాటన్ బెల్స్ అమ్మకానికి సంబంధించిన నిబంధనలు చూడాలన్నారు. సీసీఐ ప్రస్తుత పత్తి సీజన్‌లో(2023-24) తమ స్టాక్ అవసరాలు ఏమైనా ఉంటే వీలైనంత త్వరగా కవర్ చేయాలని మిల్లు కొనుగోలుదారులకు సీసీఐ విజ్ఞప్తి చేస్తుందని జీఎం పేర్కొన్నారు.

భద్రకాళి సరస్సు పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేయాలి

- భద్రకాళి బండ్ ఏరియా కమిటీ అధ్యక్షుడు రవీందర్



సమావేశంలో మాట్లాడుతున్న మర్రి రవీందర్

మట్టెవాడ, జూలై 31: నగరంలోని భద్రకాళి చెరువు ఫోర్ షోర్ బండ్ ప్రాంతాన్ని ఎఫ్‌టీఎల్ నుంచి మినహాయించి హెచ్‌ఎండీఏ జీవో ప్రకారం భద్రకాళి సరస్సు పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని భద్రకాళి బండ్ ఏరియా కమిటీ అధ్యక్షుడు మర్రి రవీందర్ అన్నారు. బుధవారం వరంగల్ హంటర్‌రోడ్డు 12 మోరీల జంక్షన్ వద్ద బృందావన్ కాలనీలో ఏర్పాటు సమావేశంలో రవీందర్ మాట్లాడుతూ భద్రకాళి చెరువు ఫోర్ షోర్ బండ్ ప్రాంతాన్ని రెసిడెన్షియల్ జోన్‌గా మార్పు చేయాలని పలుమార్లు ప్రభుత్వాలకు, అధికారులకు విజ్ఞప్తి చేశామన్నారు. కానీ, ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టకుండా కార్పొరేషన్ అధికారులు నోటీసులు జారీ చేశారని పేర్కొన్నారు. కుడా అధికారులు డీపీ నంబర్ 9/99, సర్వే నంబరు 649లో ఉన్న భద్రకాళి చెరువు ఫోర్ షోర్ బండ్ ప్రాంతంలో 36 మందికి లేఔట్ చేసి భూమి పట్టాలు ఇచ్చారన్నారు. పట్టాలు పొందిన వారు 24 సంవత్సరాల నుంచి నివాసం ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. 1997లో అప్పటి మునిసిపల్ కమిషనర్ అరవింద్ కుమార్ కూడా ప్రత్యేక అధికారిగా ఉన్న సమయంలో హంటర్‌రోడ్ నిర్వాసితులతో సమావేశం నిర్వహించి బండ్ డెవలప్‌మెంట్ ఫండ్‌కు రూ.3వేలు ప్రతి వ్యక్తి చెల్లించాలని చెప్పడంతో యజమానులంతా చెల్లించారన్నారు. గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ ద్వారా బిల్డింగ్ అనుమతులు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ లైన్లు ఏర్పాటు చేశారని తెలిపారు. లేక్ ప్రొటెక్షన్ కమిటీని ఏర్పాటు చేసి వెంటనే సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మల్లికార్జున్, సదానందం, సాయిలు, శ్రీనాథ్, జలేందర్, ప్రభాకర్, సంజీవచారి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ పేరుతో ఫేక్ మెసెజ్‌లు

- మోసపూరిత మెసెజ్‌లను నమ్మొద్దు : కలెక్టర్

వరంగల్ కలెక్టరేట్, జూలై 31 : జిల్లా కలెక్టర్ సత్యశారద పేరుతో సైబర్ నేరగాళ్లు ఫేస్‌బుక్‌లో నకిలీ ఖాతా సృష్టించారు. ఈ ఖాతాను ఉపయోగించుకొని పలువురి నుంచి డబ్బులు వసూలు చేసేందుకు సైబర్ నేరగాళ్లు యత్నిస్తున్నారు. కలెక్టర్ సమావేశంలో ఉన్నారని, అర్జెంట్‌గా డబ్బులు కావాలంటూ 94784977145 శ్రీలంక నంబర్ నుంచి సందేశం పంపిన సైబర్ నేరగాడు డబ్బులు ఫోన్‌పే చేసి స్క్రీన్‌షాట్ షేర్ చేయాలని కోరుతూ పలువురికి మెసెజ్‌లు పంపాడు. దీన్ని గమనించిన జిల్లా కలెక్టర్ సత్యశారద బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన అసలు ఫేస్‌బుక్ అకౌంట్ ద్వారా అందరిని అప్రమత్తం చేశారు. తన పేరుతో ఎవరు డబ్బులు అడిగినా ఇవ్వొద్దని సూచించారు. మోసపూరిత మెసెజ్‌లను వీలైనంత త్వరగా బ్లాక్ చేయాలని కలెక్టర్ కోరారు.

గణాంక దర్శిని పుస్తకం ఆవిష్కరణ

వరంగల్ కలెక్టరేట్, జూలై 31 : సామాజిక ఆర్థిక ప్రణాళిక విధాన రూపకల్పనలో గణాంకాల పాత్ర ముఖ్యమైందని కలెక్టర్ సత్యశారద అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా గణాంక దర్శిని పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. రోజువారి జీవితంలో గణాంకాల వాడకం విధానాలను రూపొందించడంలో గణాంకాలు దోహద పడతాయన్నారు. జిల్లా గణాంక దర్శినిలో జనాభా, వాతావరణం, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, విద్య, రవాణా, నీటి వనరులు, పంటలు, కమ్యూనికేషన్, బ్యాంకింగ్, ఫైనాన్స్ లోకల్‌బాడీ తదితర విషయాలకు సంబంధించిన అంశాలు వివరంగా ఉన్నాయన్నారు. గణాంక దర్శినిలో అన్ని శాఖల జిల్లా గణాంక వివరాలు పొందుపర్చినట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, ముఖ్య ప్రణాళిక అధికారి గోవిందా రాజన్, జడ్పీ సీఈవో రామిరెడ్డి, డీఈవో వాసంతి, ఆర్డీవో కృష్ణవేణి, గణాంక అధికారి ఉషారాణి, ఉప గణాంక అధికారి ప్రభాకర్ పాల్గొన్నారు.

ఆయిల్‌పాం సాగుపై దృష్టి సారించాలి : కలెక్టర్

సంగెం, జూలై 31: గ్రామీణ ప్రాంత రైతులు ఆయిల్‌పాం సాగుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సత్యశారద సూచించారు. బుధవారం మండలంలోని రామచంద్రాపురం, గవిచర్ల గ్రామాల్లో సాగవుతున్న ఆయిల్‌పాం పంట క్షేత్రాలను పరిశీలించారు. సాగులో చేపట్టాల్సిన పనులను, తోటలో వేసే అంతర పంటలను, వినియోగిస్తున్న ఎరువులను, చీడపీడల నివారణ పద్ధతులను నేరుగా రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు. మూడేళ్లుగా చేస్తున్న రైతులు అనుభవాలను కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్‌పాం సాగును సేంద్రీయ వ్యవసాయం ద్వారా చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాసరావు, ఎంపీడీవో రవీందర్, రామ్‌చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ మేనేజర్ సురేష్ నారాయణ్, తిరుపతి, శంకర్, రైతులు చంద్రయ్య, సాంబమూర్తి, కోటి, గోవర్ధన్, ఇంద్రయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ క్షేత్రాల్లోకి కేంద్ర బృందం



తీగరాజుపల్లిలో వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలిస్తున్న కేంద్ర బృందం సభ్యులు

సంగెం, జూలై 31: మండలంలోని తీగరాజుపల్లి గ్రామంలో వ్యవసాయ క్షేత్రాలను బుధవారం సెంట్రల్ సెక్రటేరియట్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ల బృందం పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలను అడిగి తెలుసుకున్నారు. రైతుబంధు, రైతు బీమా, క్రాప్ బుకింగ్, పంటల కొనుగోలు నిర్వహణ, రుణమాఫీ, పీఎం కిసాన్ సాంకేతిక సలహాల వివరాలు తెలుసుకున్నారు. వరి, పత్తి, మొక్కజొన్న, ఆరుతడి పంటల గురించి వివరంగా రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ వాటి పూర్తి స్థాయి వివరాలను నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో ఏఈవో అఖిల్, సెక్రటరీ మమత, నర్సింహచారి, మంగ్య, సోమ్లా, పాషా, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది అధ్యాపకులే

శంభునిపేట, జూలై 31: విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది అధ్యాపకులేనని సామాజికవేత్త యాడాల జగపతి అన్నారు. వరంగల్ రంగశాయిపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేసి బదిలీపై వెళ్తున్న 10 మంది అధ్యాపకులను బుధవారం కళాశాలలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జగపతి మాట్లాడుతూ కళాశాలలో పనిచేయడం అంటే కళాశాల అభివృద్ధిలో పాలుపంచుకోవడమేనని కొనియాడారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు తప్పవని, ఎక్కడైనా అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు వస్తుందన్నారు. బదిలీపై వెళ్తున్న అధ్యాపకులు డాక్టర్ ఎ.శ్రీనివాస్‌రెడ్డి, రెడ్డప్ప, ఎంఎంకే రహీముద్దీన్, ఎం.సోమయ్య లూనావత్ వాల్యా, రంగు రుద్రాణి, ఎ.రమేష్, బి.రాజశేఖర్, సుధాకర్, సందీప్‌లను సత్కరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు ప్రేమలత, సీనియర్ అసిస్టెంట్ జహీర్‌ఖాన్, పాడిశెట్టి శ్రీనివాస్, యాడాల రమ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

సమాజ నిర్దేశకులు ఉపాధ్యాయులే : ఎంఈవో

గీసుగొండ, జూలై 31: తరగతి గదుల్లో విద్యార్థులకు క్రమశిక్షణతో విద్యాబుద్ధులు చెప్పి ఉత్తమ సమాజాన్ని నిర్దేశించేది ఉపాధ్యాయులేనని ఎంఈవో చదువుల సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని వంచనగిరి జడ్పీ పాఠశాల గెజిటెడ్ హెచ్‌ఎం ఇట్యాల ముత్యాలు పదవీ విరమణ వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాలు దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతం ఎంఈవో మాట్లాడుతూ 30 సంవత్సరాలకు పైగా విద్యార్థులకు ఆయన అందించిన సేవలు ఆదర్శనీయమని అన్నారు. పదవీ విరమణ సహజమని, అయితే అంకితభావంతో పని చేసిన ఉపాధ్యాయులకు ఎప్పుడైనా, ఎక్కడైనా గౌరవం దక్కుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి రవీందర్, గ్రామ ప్రత్యేకాధికారి సుధాకర్, 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను శివరాణి అనిల్‌కుమార్, హెచ్‌ఎంలు పట్టాభి, సంపత్‌రావు, రజాక్, మోహన్‌రావు, వేణుఆనంద్, బాలకుమార్, కమల, పీఆర్టీయూ నాయకులు రవీం దర్, పట్టాభి, సూరం శంకర్‌రావు, మార్త శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాంగోపాల్ రెడ్డి, సలీంపాషా, హైమావతి, మధుకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతోనే పోలీసు ఉద్యోగికి గుర్తింపు

- ఫోర్త్ బెటాలియన్ కమాండెంట్ రామ్‌ప్రకాశ్

శంభునిపేట, జూలై 31: క్రమశిక్షణ, నిజాయితీనే పోలీసు ఉద్యోగికి గుర్తింపు తీసుకువస్తుందని టీజీఎస్పీ ఫోర్త్ బెటాలియన్ కమాండెంట్ రామ్‌ప్రకాశ్ అన్నారు. మామునూరులోని టీజీఎస్పీ బెటాలియన్‌లో విధులు నిర్వహించిన ఆర్ఐ ఏవీఎస్‌రెడ్డి, ఏఆర్ఎస్ఐ వెంకటస్వామి, సయ్యద్, శంషాక్‌లు బుధవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా బెటాలియన్‌లో ఏర్పాటు చేసిన అభినందన సభలో కమాండెంట్ రామ్‌ప్రకాశ్ వారిని ఘనంగా సత్కరించి మాట్లాడారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులు అంకితభావంతో విధులు నిర్వహించారని కొనియాడారు. పదవీ విరమణ ద్వారా వారు ఆరోగ్యంగా కుటుంబ సభ్యులతో గడిపే అవకాశం కలిగిందన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు శ్రీనివాస్, వీరన్న, ఆర్ఐలు శోభన్, కిరణ్, పురుషోత్తంరెడ్డి, వెంకటేశ్వర్లు, రాజిరెడ్డి, రమేష్, చంద్రన్న, రాజ్‌కుమార్, అశోక్, కృష్ణ పాల్గొన్నారు.

లింగమూర్తిని పరామర్శించిన స్వర్ణ



లింగమూర్తిని పరామర్శిస్తున్న స్వర్ణ

వరంగల్ సిటీ, జూలై 31: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి నగరంలోని సంరక్ష ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిరువ్యాపారుల సంఘం అధ్యక్షుడు గజ్జెల లింగమూర్తిని బుధవారం డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జన్ను రవి, భూపాల్‌రెడ్డి, యాట వీరప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల్లో సామూహిక భగవద్గీత పారాయణం

వరంగల్ కల్చరల్, జూలై 31: ఆషాఢ శుద్ధ ఏకాదశిని పురస్కరించుకొని బుధవారం నగరంలోని పలు దేవాలయాల్లో సామూహికంగా భగవద్గీత పారాయణం నిర్వహించారు. ప్రతీ ఏకాదశికి ఆలయాల్లో భక్తులు సామూహికంగా పారాయణాన్ని నిర్వహిస్తారు. ములుగురోడ్‌లోని శ్రీగణపతి సచ్చిదానంద వరద దత్తక్షేత్రంలో, బట్టల బజార్‌లోని శ్రీవెంకటేశ్వర దేవాలయం, పోతన రోడ్డులోని శ్రీమురళీకృష్ణ మందిరంలో, జేపీఎన్ రోడ్డులోని గీతాభవన్‌లో, దుర్గేశ్వరాలయం వీధిలోని సేవాశ్రమంతో పాటు పలు దేవాలయాల్లో భగవద్గీత పారాయణం నిర్వహించారు.



మత్తడి పోస్తున్న దుగ్గొండి పెద్ద చెరువు

మత్తడి పోసిన దుగ్గొండి పెద్ద చెరువు

దుగ్గొండి, జూలై31: మండల కేంద్రంలోని పెద్ద చెరువు మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షంతో మత్తడి పోసింది. గత వారం రోజులుగా అల్పపీడన ప్రభావంతో కురిసిన వర్షానికి చెరువులోకి నీరు చేరుకుంది. మంగళవారం రాత్రి ఒక్కసారిగా భారీ వర్షం కురియగా చెరువు నిండి మత్తడి పడింది. దీంతో చెరువు కింద పంట భూమి కలిగిన రైతులు సంతోషం వ్యక్తం చేసి వరి నాట్లు వేయడానికి సన్నద్ధం అవుతున్నారు.



తీగరాజుపల్లిలో వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలిస్తున్న కేంద్ర బృందం సభ్యులు

వ్యవసాయ క్షేత్రాల్లోకి కేంద్ర బృందం

సంగెం, జూలై 31: మండలంలోని తీగరాజుపల్లి గ్రామంలో వ్యవసాయ క్షేత్రాలను బుధవారం సెంట్రల్ సెక్రటేరియట్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ల బృందం పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలను అడిగి తెలుసుకున్నారు. రైతుబంధు, రైతు బీమా, క్రాఫ్ బుకింగ్, పంటల కొనుగోలు నిర్వహణ, రుణమాఫీ, పీఎం కిసాన్ సాంకేతిక సలహాల వివరాలు తెలుసుకున్నారు. వరి, పత్తి, మొక్కజొన్న, ఆరుతడి పంటల గురించి వివరంగా రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ వాటి పూర్తి స్థాయి వివరాలను నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో ఏఈవో అఖిల్, సెక్రటరీ మమత, నర్సింహచారి, మంగ్య, సోమ్లా, పాషా, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో పారిశుధ్య పనులు చేపట్టాలి

దుగ్గొండి, జూలై31: గ్రామాలలో సీజనల్ వ్యాధులు రాకుండా పారిశుధ్యం పనులు చేపట్టాలని, అందుకు గ్రామాలలోని సిబ్బంది, కార్యదర్శులను చైతన్య పరచాలని పీవోడబ్ల్యూస్త్రీ సంఘటన రాష్ట్ర కార్యదర్శి మోడెం శ్రీలత డిమాండ్ చేశారు. పీవోడబ్ల్యూ స్త్రీ సంఘటన ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో డీటీ ఉమారాణికి వినతి పత్రం అందించి మాట్లాడారు. ఆరోగ్య శాఖ, గ్రామ స్థాయి అధికారులను పారిశుధ్యం నిర్మూలనకై చర్యలు తీసుకునే విధంగా తగు సూచనలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతుకూలీ సంఘం నాయకులు భూమ అశోక్, శివరాత్రి కుమారస్వామి, ఎలకంటిచిన్న కుమారస్వామి, అనిత, నల్లగొండ రాజ్‌కుమార్, గట్టు మొగిలిలు తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సప్లై హమాలీల రేట్లు పెంచాలి

వర్ధన్నపేట, జూలై 31: సివిల్ సప్లై హమాలీల రేట్లు పెంచాలని ఏఐటీయూసీ సివిల్ సప్లై యూనియన్ జిల్లా అధ్యక్షుడు జలగం భిక్షపతి డిమాండ్ చేశారు. రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం వర్ధన్నపేట ఎంఎల్ఎస్ పాయింట్ తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై హమాలీ సంఘం ఆధ్వర్యంలో సివిల్ సప్లై గోదాం వద్ద నిరసన వ్యక్తం చేసి హైదరాబాద్‌కు కమిషనరేట్‌కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా హమాలీల సమస్యలుపరిష్కరించాలని గతంలో పలుమార్లు రాష్ట్ర కమిషనర్, జిల్లా అధికారులకు వినతిపత్రాలు అందించినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త రేట్లు కార్మికులకు వెంటనే వర్తింప చేసేలా చర్యలు తీసు కోవాలన్నారు. కార్యక్రమంలో హమాలీ కార్మికులు ల్యాదల్ల ఆనందం, కొండేటి శ్రీనివాస్, జలగం రవి, తుమ్మల వేణు, భుజంగం, కే.రవి, జె.మోహన్ పాల్గొన్నారు.

దోపిడీ, అణచివేతలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

నర్సంపేట టౌన్, జూలై 31: దోపిడీ అణచివేతలకు వ్యతిరేకంగా సామాజిక వామపక్ష శక్తులు ఐక్యంగా ఉద్యమించాలని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదెగోని రవి పిలుపునిచ్చారు. పట్టణంలోని ఓంకార్ భవన్‌లో మంద రవి అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశానికి రవి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పాలక పార్టీలు అనేక ఆశా జనకమైన హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చాక దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు. జనగణన చేపట్టి జనాభాకనుగుణంగా సంక్షేమ పథకాలను, చట్టసభల్లో వాటాను అందించకుండా విస్మరిస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో ఎంసీపీఐ(యూ) నాయకులు వనం సుధాకర్, గోనె కుమారస్వామి, పెద్దారపు రమేష్, ప్రతాప్, బాబురావు, వెంకన్న, రాగసుధ పాల్గొన్నారు.

పల్లెల పచ్చదనంతోనే దేశ పురోగతి

జడ్పీ సీఈవో రాంరెడ్డి



గ్రామంలో పర్యటిస్తున్న అధికారుల బృందం

వర్ధన్నపేట రూరల్, జూలై 31: పల్లెల పచ్చదనంతోనే దేశ పురోగతి సాధ్యమని జడ్పీ సీఈవో, ఇన్‌చార్జి డీపీవో రామిరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం మండలంలోని ఇల్లంద గ్రామంలో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సెంట్రల్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ల పర్యటన మూడో రోజు సాగింది. ఈ సందర్భంగా గ్రామంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును, వ్యవసాయ క్షేత్రాలను, రైతు వేదికను, అంగన్‌వాడీలను, ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో రామిరెడ్డి సైతం బృందంతో కలిసి తిరిగారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పల్లెల తీరు తెన్నులు, వాటి స్థితిగతులను తెలుసుకోవడంతో పాటు గ్రామాల పరిపాలనను అధ్యయనం చేసేందుకు కొన్ని బృందాలు వరంగల్ జిల్లాకు వచ్చాయన్నారు. పేద ప్రజలకు గ్రామాల అధికారుల నుంచి అందుతున్న సేవల పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేసినట్లుగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ, ఎంపీవో ధనలక్ష్మి, ఏపీఎం వేణు, సెక్రటరీ రామారావు, సీసీ గోలి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

అధికారుల తప్పిదంతో మహిళా రైతుకు అన్యాయం

• రుణమాఫీ జాబితాలో లేని పేరు • అధికారుల తీరుపై ఆగ్రహం

నల్లబెల్లి, జూలై 31: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీలో మండలంలోని ఓ మహిళా రైతుకు అన్యాయం జరిగింది. నల్లబెల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధికారుల తప్పిదంతో ఆమె నష్టపోయింది. మహిళా రైతు సునీత తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నందిగామకు చెందిన భూక్య సునీత నర్సంపేట ఎస్‌బీఐ బ్యాంకులో పంట రుణం రూ.55వేలు తీసుకుంది. ప్రభుత్వం విడుదల చేసిన మొదటి విడత రుణమాఫీలో తన పేరు లేకపోవడంతో అధికారుల చుట్టూ తిరిగింది. ఈ క్రమంలో మండల వ్యవసాయ కార్యాలయానికి వెళ్లి అధికారిని సంప్రదించగా వారు రికార్డులను పరిశీలించి రుణమాఫీ కాలేదని తెలిపారు. అనంతరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో మొగిలిని సంప్రదించగా రికార్డులు చూసి మీ ఆధార్ కార్డు నెంబర్‌లో మండలంలోని బిల్‌నాయక్ తండాకు చెందిన మరో మహిళా రైతు భూక్య సునీత పేరిట నమోదైనట్లు తెలిపారు.

దీంతో తనకు సొసైటీలో సభ్యత్వమే లేదని తన ఆధార్ కార్డు నెంబర్‌ను ఎలా నమోదు చేస్తారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసింది. తప్పిదం జరిగిందని సరి చేస్తామని సీఈవో మొగిలి తెలిపారు. మండలంలో ఈ విధంగా ఇంకెన్ని జరిగాయోనని తీవ్రమైన చర్చ జరుగుతోంది. తక్షణమే అధికారులు స్పందించి విచారణ చేపట్టాలని రైతులు కోరుతున్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

అభివృద్ధి పనులు, నిధులపై సమాచారమివ్వండి

కమిషనర్‌కు కౌన్సిలర్ల వినతి



మునిసిపల్ ఉద్యోగి నాగరాజుకు వినతి పత్రం అందజేస్తున్న కౌన్సిలర్లు

నర్సంపేట, జూలై 31: నర్సంపేట పట్టణంలో గత నాలుగు సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధి పనులు, నిధులపై సమాచారం ఇవ్వాలని కోరుతూ బుధవారం పదిమంది కౌన్సిలర్లు మునిసిపల్ ఉద్యోగి నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా పట్టణంలో అభివృద్ధి కుంటుపడుతున్నదని ప్రతీ కౌన్సిల్ సమావేశంలో ఎంత మొరపెట్టుకున్నా పట్టించుకున్న నాథుడే లేడన్నారు. పనులు ఎక్కడికక్కడ నిలిచిపోగా బడ్జెట్ మాత్రం విపరీతంగా పెరిగిపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తున్నదన్నారు. 2020 నుంచి 2024 వరకు వార్డుల్లో మునిసిపల్ ఆధ్వర్యంలో ఎన్ని పనులు చేశారు, నిధులు ఎంత ఖర్చు చేశారు, ఎంత మందికి చెక్కులు ఇచ్చారనే విషయాలపై సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దేవోజు తిరుమల, జుర్రు రాజు, లూనావత్ కవిత, శీలం రాంబాబు, రామసహాయం శ్రీదేవి, గద్దె రజిత, గంప సునిత, రుద్ర మల్లీశ్వరి, బోడ గోల్యా, బానాల ఇందిర పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను బీసీ ఏలో చేర్చాలి



ఖానాపురంలో ఆర్ఐకి వినతిప్రతం అందజేస్తున్న ముదిరాజ్‌లు

ఖానాపురం, జూలై 31: ముదిరాజ్‌లను బీసీ ఏలో చేర్చాలని కోరుతూ బుధవారం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పొన్నం మొగిలి ఆధ్వర్యంలో ఆర్ఐ సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులు, కుంటలపై మత్స్య సంపదపై ముదిరాజ్‌లకు హక్కులు కల్పించాలన్నారు. మత్స్యకారుల అభివృద్ధికి రూ.1000కోట్ల నిధులు మంజూరి చేసి 75శాతం సబ్సిడితో సంక్షేమ పథకాలు చేపట్టాలన్నారు. తెలంగాణ మత్స్య అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేసి తగిన నిధులు కేటాయించాలన్నారు. 50సంవత్సరాలు నిండిన మత్స్యకారులకు ఆసరా పింఛన్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రత్యేక గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలని, ఉచిత చేపపిల్లల పంపిణీ పథకం 100శాతం మత్స్యకారులకు చేరే విధంగా పంపిణీ చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు జినుకల కొమ్మాలు, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు చొప్పరి సోమయ్య, జిల్లా ప్రధానకార్యదర్శి నీరటి సదానందం, మండల అధ్యక్షుడు అన్నబోయిన లింగయ్య, దొంతబోయిన ఎల్లయ్య, మాజీ సర్పంచ్ బాషబోయిన ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

● చెన్నారావుపేట: ముదిరాజ్ కులస్థులను బీసీ డీ నుంచి బీసీ ఏలో చేర్చాలనే డిమాండ్‌తో బుధవారం మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్థులు, సంఘం నేతలు స్థానిక తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ముదిరాజ్ సహకార సొసైటీకి రూ.1000 కోట్లు కేటాయించాలని, ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. నరేందర్, హంస నరేశ్, సాంబయ్య, ముత్యం రాజు, లక్క కుమారస్వామి,లు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



పర్వతగిరిలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న అధికారులు

పర్వతగిరి, జూలై 31: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్ వో గోపాల్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని ఆయా గ్రామాల కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలతో మండలపరిషత్ కార్యాలయంలో వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో దోమలవల్ల అనేక రోగాలు వస్తాయని, వర్షపునీటిని నిల్వఉండకుండా చూడాలన్నారు. గ్రామాల్లో గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా పారిశుధ్య చర్యలు చేపట్టాలని, నీరునిలిచే ప్రదేశాల్లో బ్లీచింగ్‌పౌడర్ చల్లించాలని అన్నారు. అకస్మాత్తుగా వచ్చే గుండెపోటు నుంచి రక్షించే విధానమైన సీపీఆర్‌పై ప్రతీఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమంలో ఎవరైనా నూతన ఆవిష్కరణలు కనుగొంటే ఇన్నోవేషన్ యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి సంజీవరెడ్డి తెలిపారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, ఎంపీవో శ్రీనివాసులు, ఏపీవో సుశీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కోళ్లబోనులో కొండచిలువ



బోనులో ఉన్న కొండచిలువ

పర్వతగిరి, జూలై 31: కోళ్లబోనులోకి కొండచిలువ దూరిన సంఘటన మండలంలోని తురకలసోమారంలో బుధవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఎస్‌కె.షఫీక్ ఇంటివద్ద పెరటికోళ్లను ఉంచడానికి గాను బోను ఏర్పాటుచేశాడు. పొద్దంతా బయట తిరిగిన కోళ్లను సాయంత్రం బోనులో వేసేవాడు. ఈక్రమంలో ఆ బోనులోకి కొండచిలువ దూరి కోడిని పట్టుకుని తినేసింది. దీంతో గమనించిన షఫీక్ కుటుంబసభ్యులు, గ్రామస్థులు భయంతో దానిని కొట్టిచంపివేశారు. షఫీక్ ఇళ్లు ఊరికి దూరంగా ఉండడంతో పంటపొలాల నుంచి కొండచిలువ వచ్చి ఉంటుందని భావిస్తున్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి



సురేష్ (ఫైల్)

గీసుగొండ, జూలై 31: మండలంలోని మంగలితండాకు చెందిన నునావత్ సురేష్(25) అనే యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన ప్రకారం... సురేష్ కొన్నేళ్లుగా మానసిక పరిస్థితి సరిగా లేక పలుమార్లు ఆత్మహత్యాయత్నానికి పాలుపడ్డాడు. ఈనెల 27న కూడా సురేష్ ఎలుకల మందును కూల్‌డ్రింక్‌లో కలుపుకొని తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. మృతుడి తండ్రి రాజు ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బాబులాల్ తెలిపారు.

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు



సదానందంను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది

వర్ధన్నపేట, జూలై 31: ప్రతీ ఉద్యోగి జీవితంలో ఉద్యోగ విరమణ సహజమని అంతకితభావంతో పనిచేసిన ప్రతీ ఉపాధ్యాయుడి పేరు విద్యార్థులు, తల్లిదండ్రుల గుండెల్లో నిలిచిపోతుందని మండల విద్యాశాఖ అధికారి నోముల రంగయ్య అన్నారు. బుధవారం వర్ధన్నపేట జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు రాపాక సదానందం ఉద్యోగ విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు రవీందర్, టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తాటికాయల కుమారస్వామి, టీఎస్ గెజిటెడ్ హెచ్ఎంలు సదానందం, భిక్షపతి, మండల అధ్యక్షుడు మనుజేందర్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, మదన్మోహన్, లలిత్‌కుమార్, అశోక్, కళ్యాణి, సునీత, పీఆర్‌టీయూ మాజీ మండల అధ్యక్షుడు తాటిపాముల రమేష్, శ్రీనివాస్, విజయభాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

● దుగ్గొండి: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా పని చేసిన ఎ. జనార్ధన్ ఉద్యోగ విరమణ పొందగా హెచ్‌ఎం ఎలగొండ రామస్వామి, ఉపాధ్యాయ బృందం బుధవారం ఘనంగా సన్మానించారు. హెచ్‌ఎం రామస్వామి మాట్లాడుతూ ప్రతీ ఉద్యోగికి పని విధానంతోనే గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో అహ్మద్, అజీజ్, జుమ్మీలాల్, సుశీల, సంధ్యారాణి, విజయలక్ష్మి, కరుణ, మధుసూదన్, మహేశ్, ఐలయ్యలు పాల్గొన్నారు.

అధికారుల కోసం రైతుల పడిగాపులు



వ్యవసాయ శాఖ కార్యాలయంలో అధికారుల కోసంఎదురు చూస్తున్న రైతులు

వర్ధన్నపేట, జూలై 31: రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా రుణమాఫీ పథకాన్ని రెండు విడుతలుగా అమలు చేసింది. దీంతో రుణమాఫీ జాబితాలో సాంకేతిక కారణాలతో పేర్లు లేని రైతుల సౌకర్యార్థం రైతు వేదికల్లో ప్రత్యేకంగా హెల్ప్‌డెస్క్‌లను వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసింది. జాబితాలో రుణమాఫీ జాబితాలో పేర్లు లేని రైతులు ఆవేదనతో రైతువేదికలు, వ్యవసాయశాఖ అధికారి కార్యాలయానికి పరుగులు తీస్తుండగా అక్కడ ఖాళీ కుర్చీలే దర్శనమిస్తున్నాయి. దీంతో సహనం కోల్పోతున్న రైతులు ఏఈవోలు, ఏవో పనితీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం ప్రభుత్వం రెండవ విడత రూ.1.50 లక్షల రుణమాఫీ అమలు చేయగా జాబితాలో పేర్లు లేని రైతులు హెల్ప్‌డెస్క్ కేంద్రాలకు బుధవారం వెళ్లగా ఉదయం 10 గంటలకు రావాల్సిన వ్యవసాయ అధికారులు 11 గంటలు దాటినా కార్యాలయంలో ఒక్కరు కూడా కనిపించలేదు. బాధ్యతాయుతంగా పనిచేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరుతో ప్రభుత్వానికి చెడుపేరు వస్తోందని వారి తీరు మార్చుకోవాలని పలువురు రైతులు, గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేశారు.



రామచంద్రాపురంలో రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ సత్య శారద

ఆయిల్‌పాం సాగుపై దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ సత్యశారద

సంగెం, జూలై 31: గ్రామీణ ప్రాంత రైతులు ఆయిల్‌పాం సాగుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సత్యశారద సూచించారు. బుధవారం మండలంలోని రామచంద్రాపురం, గవిచర్ల గ్రామాల్లో సాగవుతున్న ఆయిల్‌పాం పంట క్షేత్రాలను పరిశీలించారు. సాగులో చేపట్టాల్సిన పనులను, తోటలో వేసే అంతర పంటలను, వినియోగిస్తున్న ఎరువులను, చీడపీడల నివారణ పద్ధతులను నేరుగా రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు. మూడేళ్లుగా చేస్తున్న రైతులు అనుభవాలను కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్‌పాం సాగును సేంద్రీయ వ్యవసాయం ద్వారా చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాసరావు, ఎంపీడీవో రవీందర్, రామ్‌చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ మేనేజర్ సురేష్ నారాయణ్, తిరుపతి, శంకర్, రైతులు చంద్రయ్య, సాంబమూర్తి, కోటి, గోవర్ధన్, ఇంద్రయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

దుగ్గొండి, జూలై31: గ్రామాల అభివృద్ధిలో భాగంగా సర్పంచ్‌లు చేసిన పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ప్రభుత్వం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తిమ్మంపేట తాజామాజీ సర్పంచ్ రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యుడు మోడెం విద్యాసాగర్ డిమాండ్ చేశారు. మండలంలోని గిర్నిబావిలో బుధవారం ఆయన మాట్లాడారు. ఎక్కువ మొత్తంలో సర్పంచ్‌ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, బిల్లులు చెల్లించిన తర్వాతనే సర్పంచ్‌ల ఎన్నికలు నిర్వహించాలన్నారు. బిల్లులు చెల్లించకపోతే ఆగస్టు2న హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లో గాంధేయ మార్గంలో నిరసన తెలపడం జరుగుతుందన్నారు.

సైబర్‌క్రైంపై జాగ్రత్తగా ఉండాలి

దుగ్గొండి సీఐ రాజగోపాల్

దుగ్గొండి, జూలై31: సైబర్ క్రైం నేరాలపై జాగ్రత్తలు తీసుకోవాలని దుగ్గొండి సీఐ రాజగోపాల్ సూచించారు. మండలంలోని గిర్నిబావిలో పరిధిలోని న్యూవిజన్ ఉన్నత పాఠశాలలో బుధవారం సైబర్‌క్రైం, మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు, మత్తు పదార్థాల బారిన పడాకుండా ఉండాలని, చెడు స్నేహం చేయరాదన్నారు. ఆపదలో ఉన్నపుడు పోలీసులకు సమాచారం అందించాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సక్రమార్గంలో నడుచుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. శ్రద్ధగా చదవి తల్లిదండ్రుల పేరు నిలపాలని విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రిన్సిపాల్ మహిపాల్‌రెడ్డి, కరస్పాండెంట్ పొరెడ్డి నర్సింహారెడ్డి, డైరెక్టర్ మోతె రాజు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

ప్రమాదకర చెట్ల తొలగింపు

వర్ధన్నపేట, జూలై 31: వర్ధన్నపేట శివారులోని సంగెపు వాగు దగ్గరలో గల ల్యాబర్తి వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపు ప్రమాదకరంగా ఉన్న చెట్లను వర్ధన్నపేట పోలీసులు బుధవారం తొలగించారు. వర్ధన్నపేట రెండో ఎస్సై రాజు తన సిబ్బంది పిట్ట రమేష్, ఏలియా, సోమ్లా నాయక్‌తో కలిసి చెట్ల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. గత వేసవిలో గాలి దుమారాల కారణంగా ఇదే రోడ్డులో ఇటీవల మండలంలోని కట్ర్యాల గ్రామానికి చెందిన ఓ యువకుడిపై చెట్టుపడి మృతి చెందాడు. పోలీసులు రోడ్డుకు ఇరువైపుల ఉన్న ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నేడు దివ్యాంగులకు బస్‌పాస్‌ల జారీ

వర్ధన్నపేట, జూలై 31: వర్ధన్నపేట పట్టణంలోని దివ్యాంగులు బస్‌పాస్‌ల కొరకు పాత మునిసిపాలిటీ కార్యాలయంలో గురువారం ఉదయం 10.30 గంటలకు హాజరుకావాలని మునిపాలిటీ అధికారులు బుధవారం విస్తృత ప్రచారం చేశారు. అర్హులైన దివ్యాంగులకు ఆర్టీసీ అధికారులు బస్‌పాస్‌లు జారీ చేస్తారని సదరం సర్టిఫికెట్, ఆధార్‌కార్డు జిరాక్స్‌లు, పాస్‌ఫొటోలతో హాజరుకావాలన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

నెక్కొండ, జూలై 31: విద్యార్థులు ఉన్నత విద్యావంతులు కావడానికి ప్రభుత్వ పాఠశాలలు ఎంతగానో దోహదపడతాయని నెక్కొండ హై స్కూల్ హెడ్మాస్టర్ ఎం. రంగారావు, రాజరాజేశ్వరి క్రషర్ మిల్స్ యజమాని సీహెచ్ బుచ్చిరెడ్డిలు అన్నారు. నెక్కొండ హై స్కూల్‌లో రాజరాజేశ్వరి క్రషర్ మిల్లు సౌజన్యంతో 150 మంది విద్యార్థులకు బుధవారం ఉచితంగా టై, బెల్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత కలిగిన ఉపాధ్యాయులచే విద్యాబోధన ప్రభుత్వ పాఠశాలలతోనే సాధ్యమౌతుందన్నారు. నేటి ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోరేట్ స్కూళ్లకు దీటుగా అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో పాటు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, దుస్తులతో పాటు అల్పాహారం, భోజ నం అందిస్తుందన్నారు. పాఠశాలల్లో రికార్డులను భద్ర పర్చుటకు ఐరన్‌బీరువాను పాఠశాలకు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్‌కు ఘన సన్మానం

చెన్నారావుపేట, జూలై31: మండల కేంద్రంలోని నంబర్ వన్ కాలనీలో పని చేసిన అంగన్‌వాడీ టీచర్ అక్కెర లక్ష్మీబాయి ఉద్యోగ విరమణ సందర్భంగా బుధవారం ఐసీడీఎస్ సీడీపీవో విద్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ లక్ష్మీబాయి 31 ఏళ్ల పాటు అంగన్‌వాడీ టీచర్‌గా సేవలందించారన్నారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్లు మంజుల, రాధ, పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్, రాజుఅంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.